## అల్లు అరవింద్ కు చంద్రబాబు ఫోన్

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అరెస్ట్ ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు కూడా స్పందించారు. చంద్రబాబు... అల్లు అర్జున్ తండ్రి, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ కు ఫోన్ చేశారు. జరుగుతున్న పరిణామాల పట్ల ఆందోళన వద్దని సూచించారు. అల్లు అర్జున్ అరెస్ట్ తో బాధపడుతున్న అరవింద్ ను చంద్రబాబు పరామర్శించారు. ఆయనకు ధైర్యం చెప్పారు.


# నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక


## స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ విడుదల

విజయవాడలో నిర్వహించిన స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరించిన అనంతరం ప్రసంగించారు. ఇవాళ అందరినీ చూస్తుంటే, ఒక కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టడానికి ఇక్కడ సమావేశమయ్యాం అనిపిస్తోందని అన్నారు.


సూర్యాపేట | శనివారం | 14-12-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 308 | పేజీలు: 4 | వెల: రూ.1/-




## విదేశాల్లోని భారతీయుల రక్షణ తొలి ప్రాధాన్యత

- కెనడాలో ముగ్గురు భారతీయ విద్యార్థుల హత్యపై స్పందించిన భారత్
- భారతీయులకు ఇబ్బందులు తలెత్తకుండా కెనడాతో చర్చలు జరుపుతున్నట్లు వెల్లడి
- నడాలోని భారతీయుల భద్రతపై శ్రద్ధ తీసుకుంటున్నామన్న విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి

హైదరాబాద్,డిసెంబర్13,(నిజం చెపుతాం) విదేశాల్లో ఉన్న భారత పౌరుల రక్షణ కేంద్రానికి తొలి ప్రాధాన్యమని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ అన్నారు. కెనడాలో ఇటీవల ముగ్గురు భారతీయ విద్యార్థులు హత్యకు గురికావడంపై భారత విదేశాంగ శాఖ విచారం వ్యక్తం చేసింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపింది. ఈ ఘటనలపై జైశ్వాల్ మాట్లాడుతూ... ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా విదేశాంగ శాఖ చర్యలు తీసుకుంటోందన్నారు. ఒట్టావాలోని భారత హైకమిషనర్‌తో పాటు టోరంటో, వాంకోవర్‌లలోని కాన్సులేట్‌లను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. భారతీయులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అక్కడి అధికార యంత్రాంగంతో చర్యలు జరుపుతున్నామన్నారు. ఎన్నారైల రక్షణ తమకు ప్రాధాన్యతా అంశమన్నారు. కెనడాలోని భారతీయుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు చెప్పారు.

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

### ఈ నెల 16, 17 తేదీల్లో దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో వర్షాలు



అమరావతి,డిసెంబర్13,(నిజం చెపుతాం) బంగాళాఖాతంలో కొన్ని రోజుల కిందట ఏర్పడిన తీవ్ర అల్పపీడనం క్రమంగా బలహీనపడింది. ఇదిలా ఉంటే, బంగాళాఖాతంలో ఎల్లుండి (డిసెంబరు 15) మరో అల్పపీడనం ఏర్పడనుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. దక్షిణ అండమాన్ సముద్రం మీదుగా రేపటికి ఉపరితల ఆవర్తనం విస్తరించే అవకాశం ఉంది

### నేడు సంక్షేమ హాస్టళ్లలో ..

# తనిఖీలు చేయనున్న సీఎం

### హాస్టళ్లలోనే విద్యార్థులతో కలిసి భోజనం చేయనున్న సీఎం, అధికారులు

### సీఎంతో పాటు డిప్యూటీ సీఎం, మంత్రులు, సీఎస్ తదితరులు

### రాష్ట్రంలోని అన్ని గురుకులాల్లో పరిస్థితిని సమీక్షించనున్న అధికారులు



**హైదరాబాద్,డిసెంబర్13,(నిజం చెపుతాం) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు పలు సంక్షేమ హాస్టళ్లలో తనిఖీలు నిర్వహించనున్నారు. ముఖ్యమంత్రితో పాటు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు... గురుకుల, రెసిడెన్షియల్ హాస్టళ్లను రేపు వ్యక్తిగతంగా సందర్శించి తనిఖీ చేయనున్నారు. హాస్టళ్లలోనే విద్యార్థులతో కలిసి భోజనం చేస్తారు.**హాస్టళ్ల పనితీరును నిరంతరం పర్యవేక్షించేందుకు ఆకునూరి మురళి అధ్యక్షతన స్టేట్ ఎడ్యుకేషన్ కమిషన్?ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి కూడా ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టళ్లలో మరింత ప్రామాణికమైన ఆహారాన్ని అందించడంతో పాటు మెరుగైన విద్యాబోధన అవకాశాలను పెంపొందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో రేపు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మొత్తం రాష్ట్రంలోని అన్ని గురుకుల సంక్షేమ హాస్టళ్లలో పర్యటించి పరిస్థితిని స్వయంగా సమీక్షించనుంది.

### తెలంగాణ రాజకీయాల్లో

# ఆసక్తికర పరిణామం...

### టీఆర్‌పై విచారణకు గవర్నర్ ఆమోదం

- ఫార్ములా ఈ-కారు రేసు నిర్వహణలో కేటీఆర్‌పై అవినీతి ఆరోపణలు
- మాజీ మంత్రిని విచారించేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గ్రీన్‌సిగ్నల్
- దీంతో ఆయనను విచారించేందుకు అవినీతి నిరోధక శాఖ సన్నద్ధం



హైదరాబాద్,డిసెంబర్13,(నిజం చెపుతాం) తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటు చేసుకోనుంది. ఫార్ములా ఈ-కారు రేసులో అవినీతి ఆరోపణల నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను విచారించేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. దీంతో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ఆయనను విచారించేందుకు సన్నద్ధం అవుతోంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ వేదికగా గతేడాది ఫిబ్రవరిలో ఫార్ములా ఈ-కారు రేస్ జరిగిన విషయం తెలిసిందే. అయితే, ఈ ఫార్ములా ఈ-కారు రేసు నిధుల కేటాయింపులలో భారీ అవినీతి జరిగినట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ సంస్థ ఏసీబీకి ఫిర్యాదు చేసింది. దీంతో ఈ కేసులో ఇప్పటికే ఉన్న ఇద్దరు పురపాలక శాఖ అధికారులతో పాటు అప్పట్లో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్‌పై కేసు నమోదు చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఏసీబీ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేఖ రాసింది. దీనిపై స్పందించిన ప్రభుత్వం ఇద్దరు అధికారులపై విచారణకు అనుమతించింది. అలాగే ప్రజాప్రతినిధిగా ఉన్న కేటీఆర్‌పై కేసు నమోదు కోసం అనుమతి ఇవ్వాలని గవర్నర్‌ను కోరింది. దీనిపై న్యాయ సలహా మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కేటీఆర్‌ను విచారించేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు.



## రైతన్నల తొలి పోరాటం విజయవంతమైంది

### చంద్రబాబుపై ప్రజావ్యతిరేకతకు నేటి కార్యక్రమం అద్దంపట్టింది: జగన్

హైదరాబాద్,డిసెంబర్13,(నిజం చెపుతాం) కూటమి ప్రభుత్వ దగా పాలనపై రైతన్నల తొలి పోరాటం విజయవంతమైంది అంటూ వైసీపీ అధినేత జగన్ సోషల్ మీడియాలో స్పందించారు. చంద్రబాబు చేస్తున్న మోసాలను నిలదీస్తూ, అన్యాయాలను ప్రశ్నిస్తూ రైతులు ఇవాళ రోడ్డెక్కారని వెల్లడించారు. రైతులకు తోడుగా నిలిచిన వైసీపీ కార్యకర్తలు, నేతలకు అభినందనలు తెలుపుతున్నానని జగన్ ట్వీట్ చేశారు. ఎన్టీఆర్ జిల్లాలో పార్టీ నేతల అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. కేవలం ఆరు నెలల పాలనకే చంద్రబాబుపై ప్రజావ్యతిరేకతకు నేటి కార్యక్రమం అద్దంపట్టిందని స్పష్టం చేశారు.

### తెలంగాణలో సినిమా వాళ్లను

# టార్గెట్ చేస్తున్నారు...

- శాంతిభద్రతల అంశం పోలీసులు చూసుకోవాలి: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం సరికాదన్న కేంద్రమంత్రి

### అరెస్ట్ ప్రభుత్వ బాధ్యతారాహిత్యం.. అసమంజసమన్న కిషన్ రెడ్డి

హైదరాబాద్,డిసెంబర్13,(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్రంలో సినీ తారలను ఉద్దేశపూర్వకంగా టార్గెట్ చేస్తున్నారనేది అల్లు అర్జున్ అరెస్ట్ ద్వారా మరోసారి నిరూపితమైందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అల్లు అర్జున్ అరెస్ట్‌పై ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ అరెస్ట్ ప్రభుత్వ బాధ్యతారాహిత్యమని, అసమంజసమైనదని విమర్శించారు.సంధ్య థియేటర్ ప్రీమియర్ షోకు సంబంధించి నిర్వాహకులు ముందుగానే అధికారులకు సమాచారం ఇచ్చినట్లుగా చెబుతున్నారని, కాబట్టి ఈ అరెస్ట్ ఉద్దేశపూర్వకమేనని అర్థమవుతోందన్నారు. శాంతిభద్రతల అంశం పోలీసులు చూసుకోవాలని, కానీ దానిని పక్కన పెట్టి ఒకరిని వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం సరికాదన్నారు.అల్లు అర్జున్ అరెస్టును, పాలకుల అధికార దుర్వినియోగాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. రాష్ట్రంలోని సినీ నటులను టార్గెట్ చేస్తున్నారనడానికి ఈ అరెస్ట్ నిదర్శనమన్నారు. కాగా, సంధ్య థియేటర్ ఘటనలో అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు ఈ మధ్యాహ్నం అరెస్ట్ చేశారు. నాంపల్లి కోర్టులో



ప్రవేశపెట్టగా, 14 రోజుల రిమాండ్ విధించింది. మరోవైపు, హైకోర్టులో అల్లు అర్జున్‌కు మధ్యంతర బెయిల్ వచ్చింది. ఆయనను చంచల్ గూడ జైలుకు తరలించిన తర్వాత బెయిల్ వచ్చింది.

### మౌలిక వసతులు హార్డ్ వేర్ అయితే...

# ఉపాధ్యాయులు సాఫ్ట్ వేర్

- ఉపాధ్యాయ సంఘాలతో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సమావేశం
- ఫలితాల సాధనే లక్ష్యంగా సంస్కరణలు అమలు
- గత ప్రభుత్వంలో మాదిరిగా తమ వద్ద పరదాలు ఉండవన్న మంత్రి



అమరావతి,డిసెంబర్13,(నిజం చెపుతాం) ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాల సాధనే లక్ష్యంగా సంస్కరణలు అమలుచేయాలని నిర్ణయించామని, ఇప్పుడు అమలుచేయలేకపోతే రాబోయే పదేళ్లలో ప్రభుత్వ విద్యావ్యవస్థ మనుగడే ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. జీవో. 117 రద్దు నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, 100 రోజుల ప్రణాళిక, ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు తదితర అంశాలపై ఉపాధ్యాయ సంఘాలతో లోకేశ్ శుక్రవారం నాడు ఉండవల్లి నివాసంలో 4 గంటలపాటు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడారు. "రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడ్డాక గత ఆరు నెలలుగా లెర్నింగ్ అవుట్ కమ్స్ పై దృష్టి సారించాం.

## అసలు బెనిఫిట్ షోలకు అనుమతిచ్చింది ఎవరు?

- అల్లు అర్జున్ అరెస్ట్‌పైస్పందించిన హరీశ్ రావు
- మహిళ ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్న హరీశ్ రావు



హైదరాబాద్,డిసెంబర్14,(నిజం చెపుతాం)అల్లు అర్జున్ అరెస్ట్‌పై బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు. జాతీయ ఉత్తమ అవార్డు విజేత అల్లు అర్జున్ అరెస్టును ఆయన ఖండించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. అసలు బెనిఫిట్ షోలకు అనుమతి ఇచ్చింది ఎవరు? ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా సినిమా ప్రదర్శించింది ఎవరు? అని నిలదీశారు.సినిమా కోసం వెళ్లి తొక్కిసలాటలో రేవతి అనే మహిళ ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని, కానీ దీనికి అసలు కారకులు రాష్ట్ర పాలకులేనని ఆరోపించారు. చర్యలు తీసుకోవలసింది ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పైనే అన్నారు. రేవంత్ రెడ్డి బ్రదర్స్ వేధింపుల వల్లే చనిపోతున్నా అని సూసైడ్ లెటర్ రాసి సీఎం సొంత గ్రామం కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సాయిరెడ్డి ఆత్మహత్య చేసుకుంటే రేవంత్ బ్రదర్స్‌ని ఎందుకు అరెస్టులు చేయరు? అని ప్రశ్నించారు.

# సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి

తిరుమలగిరి ( సాగర్)13( నిజం న్యూస్) తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో శ్రీనివాస ఫంక్షన్ హాల్ నందు పలు మండలాలకు చెందిన సీఎంఆర్ 36 మంది 9,73,000 రూపాయల విలువ గల చెక్కుల పంపిణీ చేశారు. నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోనీ పలు గ్రామాల లబ్ధి దారులకు చెక్కుల పంపిణీ.. పలు మండలాలకు చెందిన (36) మంది లబ్ధిదారులకు 9,73,000 /- లక్షల రూపాయల విలువగల చెక్కుల పంపిణీ.. ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ కోటిరెడ్డి చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం జరిగినది

# జర్నలిస్టులపై దాడి హేయమైన చర్య

## -ఖండించిన జర్నలిస్టుల సంఘం

వలిగొండ డిసెంబర్ 13 (నిజం చెపుతాం)ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులపై దాడి చేసిన సినీ నటుడు మోహన్ బాబు పై చట్టరీత్య చర్య తీసుకోవాలని వలిగొండ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షుడు బాలగోని హనుమంత్ గౌడ్ శుక్రవారం ప్రెస్ క్లబ్ లో మాట్లాడుతూ అన్నారు. మరొకసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడు రెబ్బ కుమార స్వామి, ప్రధాన కార్యదర్శి బల్గూరి వెంకట్ రెడ్డి, కోశాధికారి మార్క భగవంతు గౌడ్, కార్యదర్శి కృష్ణస్వామి, మీడియా ప్రతినిధి సంగిశెట్టి క్రిస్టఫర్, సుదర్శన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ కళాకారుల కరపత్రం ఆవిష్కరణ



వలిగొండ డిసెంబర్ 13 (నిజం చెపుతాం)ఈనెల 21న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉద్యమ కళాకారుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన ఉద్యమ కళాకారుల కరపత్రాన్ని ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ఉద్యమ కళాకారులది అగ్రస్థానమని మాట ఆటపాటలతో గ్రామ గ్రామాన తిరిగి మహానగరం వరకు విస్తరించి ధూమ్ దాములతో దుమ్ము లేపి ఆంధ్ర పెత్తందారుల పాలనకు అంతం పలికి స్వరాష్ట్ర సాధనలో ప్రత్యేక స్థానం పొందిన వారు కళాకారులని ఆయన అన్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే సదస్సుకు జిల్లాలో నలుమూలల నుండి ఉద్యమ కారులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోకన్వీనర్ శీలం స్వామి, యాదాద్రి భువనగిరి ఉద్యమకారుల ఫోరం గౌరవ అధ్యక్షులు కళ్లెం లక్ష్మారెడ్డి, జిల్లా ఉద్యమ కళాకారుల కన్వీనర్ మల్లం వెంకటేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని రవీందర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఎక్కలదేవి శ్రీనివాస్, బత్తిని సత్యనారాయణ, అరూర్ మాజీ సర్పంచ్ జినుకల దానయ్య, ఉద్యమకారుల ఫోరం జిల్లా నాయకుడు ఎండి ఇమామ్, కొండూరు సత్తయ్య, దండ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత...



వలిగొండ డిసెంబర్ 13 (నిజం చెపుతాం)మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన పడిగం లక్ష్మీనరసమ్మ గురువారం మరణించగా వారి కుటుంబాన్ని శుక్రవారం మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్దన్ రెడ్డి పరామర్శించి ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అలాగే కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆవుల సత్యనారాయణ మూడు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు బండారు నరసింహారెడ్డి, మండల ఓబీసీ సెల్ చిలకమర్రి కనకాచారి, సింగల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, మత్స్యగిరి గుట్ట ధర్మకర్త బండి రవికుమార్, అరూరు గౌడ సంఘం అధ్యక్షులు కళ్లెం బాలశంకర్, పైల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# భగవద్గీత పఠన పోటీలో ప్రథమ స్థానం పొందిన ఎస్ ఆర్ కె వి విద్యార్థి



ఆలేరు డిసెంబర్ 13 (నిజం చెపుతాం) భారతదేశంలోనే ప్రప్రథమంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని శారాజిపేటలో భగవద్గీత స్థూప నిర్మాత,వ్యవస్థాపకులు గట్టు వేణుగోపాల స్వామి "గీతా జయంతి" సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన భగవద్గీత పఠన పోటీలో ఆలేరు శ్రీ రామకృష్ణ విద్యాలయం విద్యార్థి ముస్కె బాలశ్రీదేవి ప్రథమ స్థానం పొంది రూ.25000/- నగదు బహుమతి పొందినట్లు గట్టు వేణుగోపాలస్వామి మరియు పాఠశాల ప్రధానాచార్య బండిరాజుల శంకర్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.విద్యార్థుల్లో పఠనా శక్తిని,జ్ఞాపకశక్తిని పెంపొందించడమే కాకుండా వారి వ్యక్తిత్వ వికాసానికి భగవద్గీత పఠనం ఎంతో ఉపకరిస్తుందని వారన్నారు.పాఠశాలల్లో విద్యార్థులకు భగవద్గీత పఠనం చేయించడం అవసరమని వారు ఈ సందర్భంగా అన్నారు.ప్రథమ బహుమతి పొందిన బాలశ్రీదేవిని ఆచార్యులు మరియు పలువురు ప్రముఖులు అభినందించారు.

# బాలికలకు మెరుగైన విద్య మా లక్ష్యం



మిర్యాలగూడ డిసెంబర్ 13 (నిజం న్యూస్)మిర్యాలగూడ మండలం అలగడప గ్రామంలో రూ.3.25 కోట్లతో మంజూరు చేసిన కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) పాల్గొన్నారు. అధికారులతో కలిసి భవన నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన బాలికలకు ఉన్నత విద్యను అందించేందుకు ఈ కళాశాల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. కస్తూర్బా, మోడల్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో 40 శాతం డైట్ మరియు కాస్మొటిక్ చార్జీలను పెంచి ప్రభుత్వం విద్యార్థులకు ఆర్థికంగా అండగా నిలుస్తుందని అన్నారు."ఆడబిడ్డల చదువు కేవలం వారి కుటుంబానికే కాకుండా, మొత్తం సమాజానికి ఉపయోగపడుతుంది. కావున ప్రతి బాలిక చదువులో రాణించాలి. మీకు ఎటువంటి అవసరమున్నా, నేను అండగా ఉంటాను," అని ఆయన తెలిపారువచ్చే విద్యా సంవత్సరం నాటికి ఇంటర్మీడియట్ తరగతులను ప్రారంభించేందుకు భవన నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ, ఎంఇఓ, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలో జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మునీర్ షరీఫ్ పుట్టినరోజు వేడుకలు

మిర్యాలగూడ డిసెంబర్ 13 (నిజం న్యూస్) మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం ప్రాథమిక పాఠశాలలో డిసెంబర్ 13, 2024 శుక్రవారం నాడు జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మునీర్ కుమారుడు మునీర్ షరీఫ్ పుట్టినరోజు వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు టైలు, బెల్ట్‌లు, ఐడెంటిటీ కార్డులు, పెన్నులు, పెన్సిల్‌లు, ఎరేజర్లు, పండ్లు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి లావూరి బాలు నాయక్ మాట్లాడుతూ, "డాక్టర్ మునీర్ గారు జనయేత్రి ఫౌండేషన్ ద్వారా పేద ప్రజలకు ఉచిత వైద్యసేవలు అందించడం సంతోషకరమైన విషయం. అలాగే అవంతిపురం గ్రామాన్ని దత్తత తీసుకుని, రుసుము లేకుండా వైద్య సేవలు అందించడం అభినందనీయం. ఈ సేవలు జిల్లా మరియు దేశ స్థాయిలో విస్తరించాలని ఆశిస్తున్నాను," అని అన్నారు.ఈ సందర్భంగా ఆలగడప కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, "డాక్టర్ మునీర్ గారి సేవలు మరియు దానగుణం సమాజానికి ఆదర్శప్రాయంగా నిలుస్తాయి. ఆయనకు ఉన్న మంచితనం ఆయనను సమాజంలో అత్యున్నత స్థాయికి తీసుకువెళ్తుంది," అని కొనియాడారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింత మధు మాట్లాడుతూ, "మా విద్యార్థులకు ఈ రోజు అందించిన సహాయం కోసం జనయేత్రి ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు. ఈ ఫౌండేషన్ ద్వారా డాక్టర్ మునీర్ గారి సేవలు మరింత విస్తరించి, ఆయనకు ఉత్తమ సామాజిక సేవా పురస్కారం లభించాలని ఆకాంక్షిస్తున్నాను," అని తెలిపారుకార్యక్రమంలో పాల్గొన్నవారు:మండల విద్యాధికారి లావూరి బాలు నాయక్, డాక్టర్ మునీర్, వి. శ్రీనివాసరావు, చింత మధు, ఉపాధ్యాయులు డోరతి, వేణుధర్, రవీందర్ రెడ్డి, స్కావెంజర్ మణి, నాగమ్మ, జనయేత్రి ఫౌండేషన్ గౌరవ సలహాదారులు అహ్మద్ సార్, తాజ్ బాబా, కుటుంబ సభ్యులు మదీహ ఫాతిమా, జరీనా, మానస, అమీర్ ఆలీ, రషీద్, ద్రోణ చారి, హుసేన్, మస్తాన్, షాహిర్, చరణ్, రాఘవ, సీతారాం, కిరణ్, యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్, ఫెరోజ్ తదితరులు.

# భూములపై మట్టె తరలింపును అరికట్టాలని నిజాం షుగర్ ఫ్యాక్టరీ సొసైటీ విజ్ఞప్తి






మిర్యాలగూడ డిసెంబర్ 13 (నిజం న్యూస్)మిర్యాలగూడ (జిల్లా నల్లగొండ): నిజాం షుగర్ ఫ్యాక్టరీ వి.ఆర్.ఎస్. ఎంప్లాయిస్ వెల్ఫేర్ %డ% హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో, ఎన్.ఎస్ఎఫ్ భూములపై మట్టె తరలిస్తున్న ఘటనకు సంబంధించి, ఈ చర్యలను అరికట్టాలని సబ్ కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడమైనది.ఈ సమస్యపై సర్వే చేయబడిన భూములపై అక్రమంగా మట్టె తరలించడం జరుగుతుండగా, అంగీకారం లేని స్థానికులు ఈ చర్యను వ్యతిరేకించారు. వారు, ఎన్.ఎస్ఎఫ్. వి.ఏ.ఎస్ 20 స్థలాలను అప్పటి హైకోర్టు ద్వారా రద్దు చేయాలని కోర్టును ఆశీర్వదించారు.ఈ మేరకు, సొసైటీ ప్రతినిధులు సి.హెచ్. మోహన్రావు, యన్. ముత్తయ్య, డి. సురేందర్ రెడ్డి, యం.డి. ఫయాజ్ తదితరులు మీడియా పాయింట్ ఆఫ్ వ్యూలో బలమైన చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.విభాగం ప్రకటన: "ఈ భూములపై మట్టె తరలింపును అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలు వెంటనే చేపడితే, పేద ప్రజల భవిష్యత్తు కాపాడుకోవచ్చు."కాంటాక్ట్ వివరాలు:సి.హెచ్. మోహన్రావు: 0949599844,యన్. ముత్తయ్య: 9849449375.డి. సురేందర్ రెడ్డి: 9492869526,యం.డి. ఫయాజ్: 9985010673,

# అయ్యప్ప స్వామి దేవాలయంలో 24వ రోజు అన్న ప్రసాద వితరణ





మిర్యాలగూడ డిసెంబర్ 13 (నిజం న్యూస్) మిర్యాలగూడ పట్టణంలోని అశోక్ నగర్ లో గల అయ్యప్ప స్వామి దేవాలయంలో బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో 24వ రోజు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించబడింది. ఈ సందర్భంగా పూజా కార్యక్రమ%శీ%లో పులిమేడు ఆశ్రమ గురుస్వాములు దేశిడి శేఖర్ రెడ్డి, గోదాల జానకి రామ్ రెడ్డి స్వాముల ఆధ్వర్యంలో స్వామి వారి పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి.అనంతరం స్వామివారికి నైవేద్యం సమర్పించబడ్డారు. ఈ కార్యక్రమంలో సుమారు 1500 మంది అయ్యప్ప స్వాములు, శివ స్వాములు, ఆంజనేయ స్వాములు అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు.ఈ మహా అన్నప్రసాద కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో గుడిపాటి నవీన్, బండారు కుశలయ్య, గంట సంతోష్ రెడ్డి మరియు నేతాజీ కూరగాయల మార్కెట్ వారు సహకరించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ముక్కాపాటి వెంకటేశ్వరరావు, 25వ వార్డ్ ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి, బొబ్బ ఇంద్రారెడ్డి, యోగేశ్వర్ రెడ్డి, సుబ్బారెడ్డి, మారుతి వెంకట్ రెడ్డి, యాదిరెడ్డి, ఐ మొబైల్ శ్రీనివాస్, రమేష్ గౌడ్, కొండల్ నరేందర్, లవ మిత్ర ఒరుగంటి శివ, హరీష్ నవీన్, మోహన్ రెడ్డి, అయ్యప్ప స్వాములు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# జీవాలను వ్యాధుల బారిన పడకుండా రక్షించుకోండి..

## - అవగాహన సదస్సులో మండల పశువైద్యాధికారి చంద్రారెడ్డి

రాజాపేట,డిసెంబర్13(నిజంచెపుతాం)రాజాపేట మండలం లోని బొందుగుల గ్రామంలో గొర్రెల మేకల పెంపకదారుల అవగాహన సదస్సును ఇంటాస్ ఫార్మా కంపెనీ ఆధ్వర్యంలో శుక్రవారంఏర్పాటు చేశారు. ఈ సదస్సులో 30 మంది గొర్రెల మేకల పెంపకదారులు పాల్గొన్నారు.శీతాకాలంలో గొర్రెలకు మేకలకు ఆరోగ్యానికి సంబంధించిన విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి మరియు చలి నుండి మేకలను గొర్రెలను ఏ విధంగా రక్షించుకోవాలి అదేవిధంగా గొర్రెలను మేకలను ఎలాంటి గడ్డి రకాలు పెంచుకొని వాటిని ఆరోగ్యంగా ఉంచుకోవాలి అనే విషయాలను గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పశు



వైద్యాకారి డాక్టర్. ఎం. చంద్రారెడ్డి, ఇంటాస్ ఏరియా మేనేజర్ బుచ్చయ్య, శ్రీనివాసరెడ్డి, జి. అశోక్,భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

# నరసింహుడీ సేవలో హర్యానా గవర్నర్ దత్తాత్రేయ





యాదగిరిగుట్ట,డిసెంబర్ 13(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.అనంతరం ఆలయ ముఖ మండపంలో అర్చకులు వేద ఆశీర్వచనం అందించారు.ఈవో భాస్కరరావు స్వామివారి ఫోటో, ప్రసాదం అందజేశారు.

# అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ చేసిన పంతం కృష్ణ



ఆలేరు డిసెంబర్ 13 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్టీఏ మెంబర్ పంతం కృష్ణ రాధిక దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం వితరణ చేయడం జరిగింది. స్వాములు మొరిగాడి వెంకటేష్ గౌడ్,పాశికంటి శ్రీనివాస్, అంబాల హరీష్ గౌడ్,గంగేష్,మల్లెల శ్రీకాంత్,పూల శ్రీనివాస్,సుదగాని సాగర్,కృష్ణ,రవి,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బండారు దత్తాత్రేయ ను మర్యపూర్వకంగా కలిసిన కంతుల శంకర్



ఆలేరు డిసెంబర్ 13 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ను మర్యాద పూర్వకంగా కలిసి వారిని ఘనంగా సన్మానించిన బి.జే.వై.ఎం జిల్లా వైస్ ప్రెసిడెంట్ కంతుల శంకర్.

# లగచర్ల గిరిజన రైతుకు బేడీలు నిరంకుశత్వానికి నిదర్శనం

## -తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ధీరావత్ శ్రీను నాయక్



మిర్యాలగూడ డిసెంబర్ 13(నిజం న్యూస్) లగచర్లలో ఫార్మా కంపెనీలకు వ్యతిరేకంగా ఉద్యమించిన గిరిజనులు,దళితులు,పేద రైతులపై అక్రమ కేసులు పెట్టి సంగారెడ్డి సెంట్రల్ జైల్లో ఖైదీలుగా చేసి చిత్రహింసలకు గురిచేయడం వల్లే హీర్యానాయక్ అనే గిరిజన రైతుకు గుండెపోటు వచ్చిందని, అయినా కనికరించకుండా కరుడుగట్టిన ఖైదీలకు బేడీలు వేసినట్టు బేడీలు వేసి ఆసుపత్రికి తీసుకెళ్లడం కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క నిరంకుశత్వానికి నిదర్శనమని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ధీరావత్ శ్రీను నాయక్ ఒక ప్రకటనలో తెలియజేశారు.లగచర్లలో అధికారులపై దాడి చేశారనే పేరుతో రెస్ట్ అరెస్టైన గిరిజన, దళిత,పేద రైతులను సంగారెడ్డి జైల్లో సైతం చిత్రహింసలకు గురిచేస్తున్నారనడానికి గిరిజన రైతు హిర్యా నాయక్ సంఘటనే నిదర్శనమని ఆరోపించారు. క్రింది స్థాయి అధికారులే రైతుకు బేడీలు వేశారని అందులో రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదనే సాకుచూపి తప్పించుకోవాలని చూస్తున్నదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియకుండా తన సొంత నియోజకవర్గ రైతులపై కింది స్థాయి పోలీసులు ఇంతటి సాహసానికి పూనుకోరని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తే ఇలాగే ఉంటుందని హెచ్చరించాలనే ఉద్దేశంతోనే గిరిజన రైతు హీర్యా నాయక్ కు బేడీలు వేశారని అన్నారు. లగచర్లలో ఎటువంటి పరిశ్రమలను ఏర్పాటు చేయడం లేదని ఒకవైపు ప్రకటిస్తూనే మరోవైపు అక్కడి గిరిజనులు,దళితులు, పేద రైతులపై పోలీసు నిర్బంధకాండ ఆపకుండా ప్రభుత్వం కొనసాగిస్తోందని ఆరోపించారు. దాడికి ఎటువంటి సంబంధం లేని రైతులను సైతం అరెస్టులు చేస్తూ చిత్రహింసలకు గురిచేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు మద్దతుగా నిలిచిన గిరిజన,ప్రజా సంఘాల నాయకులకు నోటీసులు ఇస్తూ పోలీస్ స్టేషన్లకు రమ్మని వేధిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటూ ఆచరణలో ప్రజా ఉద్యమాలను భయపెట్టి అణచాలని చూస్తుందని ఆరోపించారు. గత ప్రభుత్వం ఖమ్మంలో రైతులకు బేడీలు వేశారని గగ్గోలు పెట్టిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అటువంటి నిరంకుశత్వాన్ని ప్రదర్శించడం గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా లేదని నిరూపించిందని అన్నారు.లగచర్ల భూ ఉద్యమంలో గిరిజన,దళిత,పేద రైతులపై పెట్టిన అక్రమ కేసులను బేషరతుగా ఎత్తివేయాలి. సంగారెడ్డి సెంట్రల్ జైల్ నుండి తక్షణం విడుదల చేయాలని లేకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి పూనుకుంటామని హెచ్చరించారు.

## ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులు అందరూ ఏబిసి ఐడి క్రియేట్ చేసుకోవాలి

### - డాక్టర్ గంజి రమేష్ స్టడీ సెంటర్ కో- ఆర్డినేటర్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో డిసెంబర్ 13 (నిజం చెపుతాం)డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులు అందరూ ఆన్ లైన్ లో ఏబిసి ఐడి క్రియేట్ చేసుకోవాలని శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ డిగ్రీ కళాశాల స్టడీ సెంటర్ కో- ఆర్డినేటర్ డాక్టర్ గంజి రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ యుజిసి నిబంధనల ప్రకారము 2021,2022 మరియు 2023 విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు పొందిన విద్యార్థినీ విద్యార్థులు అందరూ తప్పనిసరిగా ఏబీసీ ఐడీ పొందాలని ఆయన సూచించారు.ఐడి క్రియేట్ కోసం అడ్మిషన్ నెంబరు,మొబైల్ నెంబర్,ఆధార్ కార్డు,పాన్ కార్డులు ఉపయోగించాలన్నారు.2024 డిసెంబర్ నెలలో 14 మరియు 15వ తేదీలలో జరగాల్సిన కాంటాక్ట్ తరగతులు టిజి పీఎస్సీ గ్రూప్ %××% పరీక్షలు జరుగుతున్న కారణంగా ఓపెన్ యూనివర్సిటీ తరగతులు రద్దు చేసామని ఆయన అన్నారు. తరగతుల నిర్వహణ తదుపరి షెడ్యూల్ ను త్వరలో ప్రకటిస్తామని ఆయన అన్నారు.ఇతర వివరాలకు ఓపెన్ యూనివర్సిటీ వెబ్ సైట్ లేదా భువనగిరి స్టడీ సెంటర్ ఇంచార్జీ బొజ్జా బాలయ్య సెల్: 9000590545 పోన్ నెంబర్ ను సంప్రదించాలని ఆయన కోరారు.

# మోటకొండూరు మండల అభివృద్ధికి నిధులు కేటాయించి సమస్యలు పరిష్కరించాలి

### - పక్కా ప్రభుత్వ భవనాలు నిర్మించాలి..
### - సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్,బీర్ల ఐలయ్య వినతి

మోటకొండూరు: డిసెంబర్ 13(నిజం చెపుతాం)మోటకొండూరు మండల కేంద్రంలో గోదావరి జలాలతో చెరువు నిండిన సందర్భంగా విచ్చేసిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్,బీర్ల ఐలయ్యను కలసి మండల అభివృద్ధికి నిధులు కేటాయించి మండల సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగిందని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయ రాములు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొల్లూరు ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మండల కేంద్రం ఏర్పాటు అయ్యి ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ మండలం అభివృద్ధి నోచుకోలేదని అనేక సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కారం చేయాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని కోరారు. ప్రభుత్వ కార్యాలయాలకు స్థలాలు,కేటాయించి కార్యాలయాలు నిర్మించాలని మండల ప్రజలు మండల కేంద్రానికి రావడానికి రోడ్లు సరిగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని లింక్ రోడ్లను వెంటనే నిర్మించాలని విద్యార్థులు భువనగిరి ఆలేరు హైదరాబాదు వివిధ ప్రాంతాల్లోకి వెళ్లి చదువుతున్నారని ఇక్కడ స్థానికంగా జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని 950 సర్వే నెంబర్లు నిర్మించుకున్న సుమారు 400 ఇండ్లను గ్రామ కంఠంగా రివిజన్ రిజిస్ట్రార్ లోనమోదు చేయాలని మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ ను 30 పడగల ఆసుపత్రిగా మార్చి 24 గంటల వైద్యాన్ని అందుబాటులోకి తేవాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులువడ్డెబోయిన మహేందర్ నాయకులు బందెల పోచయ్య చీరాల ఉపేందర్ చిన్నబత్తిని రోమన్ చెరుకు అనీలు వంగపల్లి సాయిలు



కాంబోజు యాదయ్య బైరపాక సర్వే గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకం భావి తండా బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులుగా మెగావత్ రాజు



సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 13,(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని వెంకంబావి తండా బూత్ నెంబర్ 97 సంస్థాగత ఎన్నికల సమావేశాన్ని మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంస్థాగత ఎన్నికల ఇన్చార్జ్ శ్రీ గుజ్జుల సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఇ సందర్భంగా నూతన బూత్ అధ్యక్షులుగా మెగావత్ రాజుని నియమించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్,జిల్లా నాయకులు జక్కర్తి బిక్షంబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దాసోజు బిక్షమాచారి, వెంకంబావి తండా సీనియర్ నాయకులు జర్పుల వినోద్ కుమార్,మరియు వెంకంబావి తండా బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.ఎన్నికల అనంతరం సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## ఘనంగా అయ్యప్ప స్వామి18 వ మహా పడిపూజ కార్యక్రమం

చౌటుప్పల్,డిసెంబర్ 13(నిజం చెపుతాం): చౌటుప్పల్ మండలం దండు మల్కాపుర్ గ్రామం లో డాక్టర్ ఆకుల ఉప్పలయ్య గురుస్వామి 18వ మహాపడి పూజా కార్యక్రమాన్ని సర్వసతీ పుత్రుడు రమణ గురు స్వామి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉప్పలయ్య గురుస్వామిని దేప శ్యాంసుందర్ ముదిరాజ్ సన్మానించారు.ఈ పూజా కార్యక్రమం లో పబ్బు శ్రీనివాస్ గౌడ్,నెళ్ళికంటి హరిప్రసాద్,పల్లెకాడు దర్శన్,బుర్ర శివ కుమార్ గౌడ్,దౌడి లింగస్వామి,ముదిగొండ మహేష్,నెళ్ళికంటి శ్రీకాంత్ తదితర అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



## అన్ని బడుగు బలహీన వర్గాలను ఏకం చేస్తాం...??

### - తెలంగాణ తల్లిగా చాకలి ఐలమ్మను ప్రకటించేంతవరకు ఉద్యమిస్తాం...??



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో డిసెంబర్ 13(నిజం చెపుతాం)తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ వడ్డేబోయిన శ్రీధర్, ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో విలేఖరులతో మాట్లాడుతూ...తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మను విస్మరిస్తే ఓటు బ్యాంకుతో బుద్ధి చెప్తాం అని అన్నారు. ఆనాటి వెట్టిచాకిరి బారి నుండి విముక్తి కల్పించిన తెలంగాణా వీరనారి చాకలి ఐలమ్మను తెలంగాణా తల్లిగా ప్రభుత్వం ప్రకటించకుండా ఒక రూపాన్ని తయారు చేసి ఆ రూపంలో ఐలమ్మ స్ఫూర్తి కనిపిస్తుందని అనడం యావత్ తెలంగాణా ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఇప్పటి వరకు పాలకులు,ప్రభుత్వాలు అవమాన పరిచాయి.ఐలమ్మ స్ఫూర్తితో పదవులు పొందిన నాయకులు రాజకీయాల కోసం, జాతి ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడుతున్నారు.ఇప్పటికైన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రజక సంఘల సోదరులు మేల్కొని ఐలమ్మను తెలంగాణ తల్లిగా ప్రభుత్వం ప్రకటించేంత వరకు అలాగే ప్రభుత్వ కార్యాలయాల్లో ఆమె చిత్రపటాలు విగ్రహాలు ఏర్పాటు చేసి ఐలమ్మ చరిత్రను ప్రపంచానికి భవిష్యత్ తరాలకు ఆమె స్ఫూర్తినీ తెలయచేసే విధంగా మరో ఉద్యమాన్నికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## హర్యానా గవర్నర్ దత్తాత్రేయను మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ రాజపేట మండల కమిటీ

రాజాపేట,డిసెంబర్13(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట మండలం ధర్మారెడ్డి గూడెం గ్రామంలో ప్రైవేట్ కార్యక్రమానికి విచ్చేసిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయని రాజపేట బీజేపీ మండల అధ్యక్షుడు దాచేపల్లి రాజు ఆధ్వర్యంలో మండల కమిటీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. గవర్నర్ వారిని ఆప్యాయంగా పలకరించారు.అనంతరం గవర్నర్ దత్తాత్రేయ కలసి వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు.అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు దాచేపల్లి రాజు రాజపేట మండలం చల్లూరు బేగంపేట గ్రామాల్లో వందలాది ఎకరాల భూ కుంభకోణం జరిగిందని. కేంద్ర ప్రభుత్వం ద్వారా విచారణ చేయించిబాధ్యులపై చర్యలు తీసుకోవాలని మెమరండంఅందించారు.ఈ కార్యక్రమంలో మండల జనరల్ సెక్రటరీ గుజ్జ రామచెంద్రం,కిసాన్ మోర్చా అధ్యక్షులు మెండు భగవాన్ రెడ్డి,బూరెల్ల శ్రీనివాస్,మార్క శివ,భోగ పాండు,బీమనపల్లి రమేష్,మార్క నరేందర్, తమ్మలి



వెంకటేష్ మార్క శ్రవణ్, ఇమ్మడి ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ కాలనీకి చెందిన కంభంపాటి జయమ్మకు కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్ నివాళులు

మిర్యాలగూడ డిసెంబర్ 13 (నిజం న్యూస్)మిర్యాలగూడ, 10వ వార్డ్ సీఐటీయూ కాలనీకి చెందిన కంభంపాటి జయమ్మ ఈరోజు స్వర్గస్థులు కావడంతో, వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, అనంతరం వారి అంతిమ యాత్రలో పాల్గొని పాడే మోసిన మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్.దహన సంస్కారాలకు కావలసిన అన్ని ఏర్పాట్లు స్వయంగా చేపట్టి, వచ్చిన వారికి భోజన వసతులు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, 10వ వార్డ్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.తమ్మడబోయిన అర్జున్ ఇచ్చిన సేవలు స్థానికులందరి నుంచి ప్రశంసలు పొందాయి.



## మిర్యాలగూడలో ప్రభుత్వ భూమి ఆక్రమణ నివారణ కోసం సబ్-కలెక్టర్ చర్యలు



మిర్యాలగూడ డిసెంబర్ 13 (నిజం న్యూస్) 2024, డిసెంబర్ 13న శ్రీయుత సబ్-కలెక్టర్ మరియు సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్, మిర్యాలగూడ వారు మిర్యాలగూడ పట్టణంలోని తాళ్లగడ్డలో ఉన్న సర్వే నెం. 60 మరియు 61 గల ప్రభుత్వ భూమిని ఆక్రమించకుండా బోర్డు పాతించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తహసీల్దార్, మిర్యాలగూడ గారు, సర్వేయర్ మరియు మండల గిర్దవర్ గారు పాల్గొన్నారు. ఈ ప్రక్రియ ద్వారా భూమి అక్రమంగా ఆక్రమణ చేసేందుకు ఎవరు యత్నించినా, చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు.ఈ చర్య ద్వారా ప్రభుత్వ భూమి కాపాడుకోవడానికి ప్రభుత్వం మరింత కఠినంగా వ్యవహరిస్తుందని, ఇకపై ఈ భూమిపై ఏమైనా ఆక్రమణ జరగకుండా చర్యలు తీసుకునే దిశగా మెల్లగా అడుగులు వేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

## సాధన మానసిక వికలాంగుల ఆశ్రమాన్ని తనఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జి

### -సీనియర్ సివిల్ జడ్జి ఎం. ఉషశ్రీ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో

వలిగొండ డిసెంబర్ 13 (నిజం చెపుతాం)మండల పరిధిలోని టేకులసోమవారం గ్రామ సమీపంలో గల మానసిక వికలాంగుల ఆశ్రమాన్ని సీనియర్ సివిల్ జడ్జి ఎం ఉషశ్రీ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం సందర్శించారు. సాధన మానసిక వికలాంగుల కేంద్రంలో మానసిక వికలాంగుల స్థితిగతులను పరిశీలించి వారికి నిత్యం అందించే ఆహార పదార్థాల మేను, రిజిస్టర్ తనిఖీ చేసి మానసిక వికలాంగులకు అందించవలసిన మెను ఆశ్రమంలో గల మానసిక వికలాంగులను అడిగి తెలుసుకుని వారికి అందియవలసిన సౌకర్యాలను సదుపాయాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ అడ్వకేట్ దంతూరి సత్తయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## చౌటుప్పల్ ప్రభుత్వ హాస్పిటల్ సి హెచ్ సి సూపరిండెంట్ డా: రాజగోపాల్ పై చట్టరీత్య మరియు శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి

### - గైనకలజిస్టు గా విధులు నిర్వహిస్తున్న డా: శిల్పను మానసికంగా వేధిస్తున్న సూపరిండెంట్

చౌటుప్పల్,డిసెంబర్ 13(నిజం చెపుతాం):గైనకాలజిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న మహిళ డాక్టర్ పై సూపరిండెంట్ డాక్టర్ మానసికంగా వేధిస్తున్న సంఘటన వెలుగులోకి వచ్చింది.బాధిత డాక్టర్ శుక్రవారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ హాస్పిటల్ లో హైదరాబాద్ వాస్తవ్యురాలు డాక్టర్ శిల్ప గత నాలుగు నెలలుగా గైనకాలజిస్టుగా విధులు నిర్వహిస్తున్నానన్నారు. నేను నా విధులను సక్రమంగా నిర్వహిస్తున్నాకూడ గవర్నమెంట్ హాస్పిటల్ లో సి హెచ్ సి సూపరిండెంట్ గా విధులు నిర్వహిస్తున్న డా: రాజగోపాల్ నన్ను మానసికంగా వేధిస్తూ, ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. వ్యంగంగా మాట్లాడుతూ నాతో పాటు పనిచేసే హాస్పిటల్ సిబ్బంది ముందు అవమానకరంగా మాట్లాడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు.నేను ఇదే విషయంపై 5/12/ 24 న చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు కూడా చేశానని తెలిపారు.అయినా కానీ నా విధులకు భంగం కలిగిస్తూ,నన్ను మనోవేదనకు గురి చేస్తున్న డాక్టర్ రాజగోపాల్ పై చట్టపరంగా మరియు శాఖ పరమైన చర్యలు తీసుకుని నాకు తగు న్యాయం చేయాలని కోరారు.

## అన్ని దానాల కంటే విద్యాదానం గొప్పది

### - కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు- భీమిడి ప్రదీప్ జీ



చౌటుప్పల్,డిసెంబరు13(నిజం చెపుతాం): అన్నిదానాల్లో విద్యాదానం గొప్పదని,విద్యను ప్రతి ఒక్కరికి పంచుతూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బీమిడి ప్రదీప్ జీ అన్నారు. తన జన్మదినం పురస్కరించుకొని మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామంలో శుక్రవారం వాలంటరీ ఉపాధ్యాయునిలకు ప్రదీప్‌జీ వేతనాన్ని అందజేశారు.అనంతరం ప్రదీప్‌జీ మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను గమనించి తనవంతుగా విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఉన్నత విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు బాగు పడుతుందని,అలాంటి విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరు చేయూతనందించాలని అన్నారు.గ్రామంలోని యువత తమ జన్మదిన వేడుకల సందర్భంగా సామాజిక సేవలు కార్యక్రమాలు చేపడితే బాగుటుందని అభిప్రాయపడ్డారు. అంతకుముందు విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రదీప్‌జీని పాఠశాల హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య , సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య,దేవాలయ కమిటీ చైర్మన్ కుర్నాల వెంకటేష్,గ్రామశాఖ అధ్యక్షులు చేవెళ్లి కృష్ణ,మాజీ ఉపసర్పంచ్ గంగాపురం గంగాధర్,రాచకొండ నర్సింహా,బోడిగె ఆనంద్,గంగాపురం నరహరి,ధర్నె ఉపేందర్,బాతరాజు రాజీవ్,పులిగిల్ల ఇస్తారి,తూర్పింటి ఎల్లయ్య,పులిగిల్ల బిక్షమయ్య,చొప్పరి సాయి కుమార్,చేగురి దేవేందర్,మైలారం రాము తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మార్కండేశ్వర దేవస్థానం జాతర కరపత్రం ఆవిష్కరణ



### - దేవస్థానం కార్యవర్గం

సంస్థాన్ నారాయణపురండిసెంబర్13,(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శ్రీ మార్కండేశ్వర దేవాలయం నందు ఫిబ్రవరి 2వ తేదీ నుండి 5వ తేదీ వరకు 26 వ వార్షికోత్సవం జాతర నిర్వహించనున్నారు.ఈ నేపథ్యంలో దానికి సంబంధించిన జాతర కరపత్రంని శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు సూరిపెల్లి కుచేలు,ఉపాధ్యక్షులు చెరుపల్లి లక్ష్మయ్య,మిర్యాల రాజారత్నం,ప్రధాన కార్యదర్శి గుర్రం వెంకటేశం,కోశాధికారి ఏలే నరసింహ,సహాయ కార్యదర్శి చిలుకూరి శ్రీనివాస్,కార్యవర్గసభ్యులు మేకని యాదగిరి,గంజిరాములు,మేకని రామకృష్ణ సురేపల్లి రాములు,సింగం భాస్కర్,ఆలయ పూజారి దోర్నాల విట్టల్,తదితరులు,పాల్గొన్నారు.

# మోటకొండూరు చెరువు వద్ద రైతులతో కలిసి జలయజ్ఞ పూజలు చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

## - ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి కృతజ్ఞతలు తెలియజేసిన మోటకొండూరు మండల ప్రాంత రైతులు

మోటకొండూరు: డిసెంబర్ 13(నిజం చెపుతాం)మోటకొండూరు మండల కేంద్రంలోని జలయజ్ఞంలో భాగంగా శుక్రవారం మోటకొండూరు చెరువుకి గోదావరి జలాలతో నింపినందుకు అలుగు పోస్తున్న సందర్భంగా ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకు మోటకొండూరు మండల రైతులు ప్రజల పక్షాన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు యెల్ల%శీ%ల సంజీవరెడ్డి మాట్లాడుతూ...ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక చొరవ తీసుకొని ఆలేరు నియోజకవర్గం మొత్తం గోదావరి జలాలతో నింపడం చాలా సంతోషంగా ఉన్నదని వారికి మా తరపున ఆలేరు నియోజకవర్గ రైతున్నల,ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజెస్తున్నాము అన్నారు. అదేవిధంగా మోటకొండూరు చెరువుని కూడా గోదావరి జలాలతో నింపడం ఇంకా ఆనందాన్ని కలిగించిందని, అదేవిధంగా మోటకొండూరుతో పాటు మండలంలోని అన్ని గ్రామాల చెరువులకు గోదావరి జలాలను నింపిలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినా హమ్మీలన్ని అమలు చేస్తూతుందని రైతులకు రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో చేసేందుకు కృషి చేసుతుంది అని తెలియజేసారు.ఇది ప్రజాపాలన అని, అదేవిధంగా సంక్రాంతి తరువాత రైతు భరోసా కూడా రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుంది.అని రైతులకు భరోసా ఇచ్చారు. మోటకొండూరు కొత్త మండలంగా ఏర్పడిన తరువాత గత ప్రభుత్వ నాయకులు మండల అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు.



ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఐలయ్య ప్రత్యేక చొరవతో మండలని అన్ని విధాలా అభివృద్ధి చేయాలని ఇంత వరకు మండలంలో ప్రభుత్వ కార్యాలయలకు సొంత భవనాలు లేక అద్దె భవనలలో కార్యకలాపాలు కొనసాగిస్తూరని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొనిరవడం జరుగుతుంది అని, మోటకొండూరు మండలం పైన ప్రత్యేక దృష్టితో నూతన భవనలను నిర్మి%శీ%చాలని మండలంలోని పలు గ్రామాలకు లింక్ బిటి రోడ్లు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వేయాలని మండల కేంద్రంలో ఒక జూనియర్ కళాశాల అవసరం ఉందని,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 24 గంటలు పని చేసే విదంగా చర్యలు తీసుకోవాలని,మండలంలోని పలు గ్రామాలకు బస్ సౌకర్యం కల్పించాలని,మండల సమస్యలను



పరిష్కరించాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారిని మా మండల ప్రజల తరపున కోరడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు,మరియు మోటకొండూరు మండలంలోని జిల్లా నాయకులు,మండల నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,మండల మహిళా కాంగ్రెస్ నాయకురాలు,గ్రామ శాఖ అధ్యక్షులు,మండల కిసాన్ సెల్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ, నాయకులు,ఐ ఎన్ టి యు సి నాయకులు,రైతులు,కార్మికులు, కార్యకర్తలు,మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నా భోజన కార్మికుల 16 -17 తేదీలలో కలెక్టర్ ఆఫీసు ముందు ధర్నా విజయవంతం చేయాలి




సూర్యాపేట టౌన్ డిసెంబర్ 13 నిజం చెపుతాం: సూర్యాపేట జిల్లా మధ్యాహ్నా భోజన కార్మికుల 16 17 తేదీలలో కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా వంట వార్పు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర మధ్యాహ్నా భోజన కార్మికుల ప్రధాన కార్యదర్శి ఎస్ రమా పిలుపునిచ్చారు ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి చెరుకు ఏకలక్ష్మి అధ్యక్షురాలు వరలక్ష్మి మాట్లాడుతూ ఈనెల 16 17 తేదీలలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నాకు మధ్యాహ్నా భోజన కార్మికులందరూ తప్పకుండా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వివిధ పాఠశాలల్లో మధ్యాహ్నా భోజనం వంట కార్యక్రమాన్ని బందు చేసి ధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని కోరినారు ఉపాధ్యక్షురాలు సంకోజు గీత మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి కార్మికులందరూ కలెక్టర్ ఆఫీస్ కి స్కూళ్లలో వంటలు బంద్ చేసి రాగలరని సంకోజుగీత పిలుపునిచ్చారు ఈ ధర్నా కార్యక్రమానికి సిఐటియు జిల్లా మండలాల సంఘాల సహకారం అందిస్తున్నారని వారన్నారు..

# బ్రాహ్మణ సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ



హుజూర్ నగర్ డిసెంబర్ 13 నిజం చెపుతాం న్యూస్ స్థానిక కనకదుర్గ దేవాలయంలో శుక్రవారం హుజూర్నగర్ బ్రాహ్మణ సేవా సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఇట్టి సందర్భంగా బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు డాక్టర్ నారప రాజు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బ్రాహ్మణులు సంఘటితంగా ఉండి గాయత్రి భవన నిర్మాణానికి అందరు సహకరించాలని పిలుపునిచ్చారు. మొదట కనకదుర్గ అమ్మవారి కి అర్చకులు పూజలు జరిపారు. తదుపరి క్యాలెండర్లకు పూజ చేసి ఆవిష్కరింపజేశారు. ఇట్టి కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు ముడు%శీ%బ దామోదరా చార్యులు, ప్రధాన కార్యదర్శి ధూళిపాళ రామకృష్ణ ప్రసాద్, కోశాధికారి శ్యాంసుందర్, దేవాలయ అర్చకులు నరగిరి నాధుని రంగభట్టరా చార్యులు, బ్రాహ్మణ పెద్దలు బాచి మంచి వెంకటేశ్వర శర్మ, చంద్రశేఖర్ శర్మ,ఎం. వెంకటేశ్వరరావు మొదలగు వారు పాల్గొన్నారు.

# కష్టజీవుల తరుపున నిలబడి కొట్లాడేది కమ్యూనిస్టు

## - పోకల వెంకటేశ్వర్లు సిపిఐ మండల కార్యదర్శి

గరిడేపల్లి ప్రతినిధి డిసెంబర్ 13 నిజం చెపుతాం:కష్టజీవుల పక్షాన నిలబడి పోరాటం చేసేది కమ్యూనిస్టు ఎర్రజెండా అని మండల సిపిఐ కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు ఓట్ల కోసం, సీట్ల కోసం కాకుండా, ప్రజల సమస్యల పరిష్కారం కోసం, పాలక పక్షం పై నిరంతరం పోరాటాలు చేసేది కమ్యూనిస్టులు మాత్రమేనని పోకల వెంకటేశ్వర్లు అన్నారు. సిపిఐ పార్టీ సభ్యత్వ నమోదు లో భాగంగా, గరిడేపల్లి మండలం లోని పొనుగోడు గ్రామం లో జరిగిన సిపిఐ గ్రామ కమిటీ సమావేశం లో ఆయన మాట్లాడుతూ,కేంద్రం లో అధికారం లో వున్న బీజేపీ ప్రభుత్వం దేశ అభివృద్ధి పై ద్రుష్టి సారించకుండా కేవలం,




మతం ఆధారంగా పరిపాలన చేస్తున్నందున, దేశంలోని అనేక ప్రాంతాల్లో, మతకలహాలు చెలరేగి, సామాన్య మానవుడు స్వేచ్ఛ గా జీవించే పరిస్థితి లేకుండా పోయిందని , ఈశాన్య రాష్ట్రాలలో కూడా పరిస్థితి ఇదే విదంగా ఉందని, మణిపూర్ లో చెలరేగిన మంటలు నేటికీ చల్లారలేదని ఆయన అన్నారు. దేశంలో లౌకిక శక్తులు బలోపేతం కావల్సిన అవసరం వుందని, కమ్యూనిస్టులను అన్ని వర్గాల ప్రజలు ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా రైతు సంఘం నాయకులు బిల్లా కనకయ్య, గ్రామ సిపిఐ కార్యదర్శి వేశాల ఆంజనేయులు, ఏ ఐ వై ఎఫ్ మండల కార్యదర్శి మెండే లింగరాజు,గెల్లి విజయ్ కుమార్,వేశాల సత్యనారాయణ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆశీస్సులు అందరిపై ఉండాలి

## - మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

సూర్యాపేట టౌన్ డిసెంబర్ 13 నిజం చెబుతాం:అయ్యప్ప ఆశీస్సులు అందరిపై ఉండాలని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు శుక్రవారం ఆయన మాల ధారణ గురుస్వాములతో అయ్యప్ప స్వాములతో మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో చేసే స్వాముల దీక్షలు ఫలించాలి.సర్వమతాల సారాంశం మానవత్వమే.సూర్యాపేట సర్వమతాల ఐక్యతకు నిలయం అన్నారు.మరింత ఐక్యతను చాటుతూ భవిష్యత్తు తరాలకు ఆదర్శనంగా నిలుద్దాంమాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి సూర్యాపేటలోని శ్రీధర్మశాస్త్ర సేవాసమితి సన్నిధిలో అన్నదాన కార్యక్రమానికిముఖ్య అతిధిగా హాజరైన మాజీమంత్రి జగదీష్ రెడ్డి కిస్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పూజారులు, నిర్వాహకులు.స్వామివారికి అన్నప్రాసాదాలు అరగింపుచేసి.. మాలధారణ స్వాములకు వడ్డించిన జగదీష్ రెడ్డి.అనంతరం జగదీష్ రెడ్డికి ఆశీర్వచనం చేసిన పండితులు , ఘనంగా సత్కారించిన నిర్వాహకులు.ఆయన వెంట గురు స్వామి రాచకొండ దేవయ్య, మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్, మాజీ జడ్పీ వైస్



చైర్మన్ గోపగాని వెంకటనారాయణ, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పవరాల సత్యనారాయణ, బూర బాల సైదులు, శ్రీ ధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి సభ్యులు ఎర్రంశెట్టి ఉపేందర్, తోట



నరసయ్య, వెంపటి పురుషోత్తం, రాచకొండ కృష్ణ, చీకూరి కృష్ణ, మెరెడ్డి ప్రకాష్, అంతటి విజయ్, మైలారిశెట్టి కృష్ణ, గొట్టిపర్తి శ్రీకాంత్, మాల ధారణ స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బూరుగడ్డ దేవాలయంలోగోమాత పూజ



హుజూర్ నగర్ డిసెంబర్ 13 నిజం చెపుతాం శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రము బూరుగడ్డ లో ప్రతి శుక్రవారం గోపూజ కార్యక్రమం జరుగును, గోపూజ కార్యక్రమం జరిగినది,ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు:- గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్, మేరీగా కవిత, వేముల నరసింహారావు, కోల కృష్ణ ప్రసాద్, పెనుబేల్లి హనుమంతరావు, ఆలయ అర్చకులు హరీష్ కుమారా చార్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, మరియు యరగాని గోపాలం, యరగాని పూర్ణ, భాస్కర్, సంతోష్ కుమార్, అంజయ్య, శ్రీనివాస్, అనసూర్యమ్మ, వెంకాయమ్మ, ఆరేటి లక్ష్మి, ఎలమంచమ్మ, సక్కుబాయమ్మ, ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# ఈ నెల 16 17 నా మధ్యాహ్నాం భోజనం కార్మికులు వంట వార్పు విజయవంతం చెయ్యాలి యాకుబ్...

గరిడేపల్లి డిసెంబర్ 13 నిజం చెప్పుతాం: ఈ నెల 16 17 తేదీలలో కలెక్టర్ కార్యాలయాల ముందు మధ్యాహ్నాం భోజన కార్మికుల వంట వార్పు కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని సీఐటీయూ జిల్లా నాయకులు యస్ కే యాకుబ్ కోరారు శుక్రవారం మధ్యాహ్నాం భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఎంపీడీఓ కీ వినతిపత్రం అందించారు ఈ సందర్బంగా ఆయన మాట్లడుతూ మధ్యాహ్నాం భోజన కార్మికులను ప్రభుత్వం పట్టించుకోట్లేదని తద్వారా వారు అనేక సమస్యలు గురి అవుతున్నారని అన్నారు ఏజీన్సిలకు కనీసం వేతనం 26వెల రూపాయిలు ఇవ్వాలని అలాగే గ్యాస్ అందించాలని మెనూ చార్జెస్ పెంచాలని మాస్కులు యూనిఫామ్ ఇవ్వాలని పెరిగిన ధరలకు అనుగుణంగా రేట్లు పెంచి వారిని ఆదుకోవాలని అన్నారు



ఈ కార్యక్రమలో అంజయ్య లలిత మంగమ్మ లక్ష్మి విరమ్మ వెంకటమ్మ తో పాటు పలువురు పాల్గొన్నారు

# తెలంగాణ భక్తుల పట్ల వివక్ష తగదు..



హుజూర్ నగర్ డిసెంబర్ 13 నిజం చెపుతాం న్యూస్ ఆర్ట్ ఆఫ్ లివింగ్ రాష్ట్ర ఆర్గనైజర్స్ తూముల వేంకటేశ్వర్లు గిరిజతిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం తెలంగాణ ప్రభుత్వ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను ఆమోదించకపోవడం తెలంగాణ భక్తుల పట్ల వివక్ష చూపినట్లే అవుతుందని ఆర్ట్ ఆఫ్ లివింగ్ రాష్ట్ర ఆర్గనైజర్స్ తూముల వెంకటేశ్వర్లు గిరిజ అన్నారు. శుక్రవారం స్థానికంగా జరిగిన విలేఖరులతో వారు మాట్లాడుతూ... గత కొన్ని దశాబ్దాలుగా ఉన్న సంప్రదాయాలను పద్ధతులను గత వైఎస్ఆర్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న చంద్రబాబు ప్రభుత్వం టీటీడీ బోర్డు గత సంప్రదాయాన్ని కొనసాగించాలన్నారు. ఈ విషయమై తెలంగాణ మంత్రులు ప్రజాప్రతినిధులు గత సంవత్సర కాలంగా పలుమార్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ పట్టించుకోకపోవడం సరైనది కాదన్నారు. ఇటీవల హైదరాబాద్ వచ్చిన టిటిడి బోర్డు చైర్మెన్ బిఎస్ నాయుడును మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే హరీష్ రావు కలసి తెలంగాణ ప్రజప్రతినిధుల సిఫారసు లేఖలను తెలంగాణ భక్తుల విఐపి దర్శనానికి అనుమతించాలని విన్నవించారు. టిటిడి బోర్డు చైర్మెన్ ఏపీ ముఖ్యమంత్రితో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని ప్రకటించి నెల రోజులు దాటినా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. ఈ విషయమై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో చర్చించి సరైన నిర్ణయం తీసుకొని తెలంగాణలో ఉన్న నాలుగున్నర కోట్ల భక్తుల మనోభావాలను గౌరవించే విధంగా చూడాలని వారు కోరారు.

# హనుమాన్ దీక్ష స్వాముల ఇరుముడి మహోత్సవము లో శివనాయక్



పెన్ పహాడ్ డిసెంబర్ 13 నిజం చెపుతాం పెన్ పహాడ్ మండల పరిధిలోని మరస కుంట తండాలో శ్రీ అభయాంజనేయ స్వామి మాల ధారణ స్వాములు 41 రోజు దీక్షను పూర్తి చేసుకుని ఇరుముడి మహోత్సవ కార్యక్రమం చేపట్టినారు ఇరుముడి మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెన్ పహాడ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ నాయక్ హాజరై ఆయన మాట్లాడుతూ భక్తి భావంతో 41 రోజు దీక్షను పూర్తి చేసిన స్వాములకు మరియు తండా ప్రజలకు ఆ రామదూత, రాక్షస మర్దన, అతిబలవంతుని, ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఉండాలని ఆయన హనుమాన్ మాల ధారణ స్వాములకు నమస్కరించినారు ఈ కార్యక్రమంలో మాల ధారణ స్వాములు తండా ప్రజలు గురుస్వాములు పాల్గొన్నారు..

# ఇందిరమ్మ కమిటీలకు శిక్షణ కార్యక్రమం




పెన్ పహాడ్ ప్రతినిధి డిసెంబర్ 13 నిజం చెప్పుతాం ఇందిరమ్మ కమిటీలకు శిక్షణ కార్యక్రమము స్థానిక రైతు వేదికలో జరిగినది పెన్ పహాడ్ మండలంలోని వివిధ గ్రామాల గ్రామ పంచాయతీల పరిధిలోని ఇందిరమ్మ కమిటీల సభ్యలకు శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక యందు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడినది, ఇట్టి కార్యక్రమంను ఉద్దేశించి తాసిల్దార్ ధారావత్ లాలు నాయక్ మాట్లాడుతూ రాబోయే ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం లో భాగంగా సర్వే దగ్గర నుండి మొదలుకొని లబ్ధిదారులకు ఇల్లు నిర్మించే వరకు ఇట్టి కమిటీ సభ్యులు క్రియాశీలక పాత్ర పోషించాలని, అర్హులందరికీ ఇల్లు దక్కేలా చూడాలని, అనర్హులను తొలగించాలని కమిటీ సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సంజీవ, హౌసింగ్ సహాయ ఇంజనీర్ రాంబాబు, వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ ,ఏపీవో రవి, ఏపిఎం అజయ్, పంచాయతీ కార్యదర్శులు,ఇందిరమ్మ కమిటీల సభ్యులు పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# దాడి చేసి క్షమాపణ చెబితే సరిపోతుందా..!

**- జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం సీరియస్ గా తీసుకోవాలి-**

**- తక్షణమే మోహన్ బాబును అరెస్టు చేయాలంటూ డిమాండ్-**

**- ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు-**



కోదాడ, డిసెంబర్ 13 (నిజం చెపుతాం)మీడియా స్వేచ్ఛను హరించేలా కొందరు ప్రముఖులు ప్రవర్తిస్తున్నారని, దాడి చేసి సారీ చెబితే సరిపోతుందా అని కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు ప్రశ్నించారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ సినీ ప్రముఖుల వారి కుటుంబ విషయాలను బయట పడేలా పోలీస్ స్టేషనులకు ఫిర్యాదులు చేసుకున్నప్పుడు, ప్రజలలో పాపులారిటీ ఉన్న వారిపై, తప్పనిసరిగా మీడియా ప్రతినిధులు ఫోకస్ చేస్తారని, ఆ క్రమంలోనే మోహన్ బాబు ఇంట్లో జరిగినటువంటి గొడవలకు సంబంధించి సమాచారాన్ని ప్రజలకు అందజేస్తున్న క్రమంలో టీవీ9 జర్నలిస్టులపై సినీ నటుడు మోహన్ బాబ, ఆయన వ్యక్తిగత సిబ్బందిగాయపరచడంరహితంగా దాడి చేసి గాయపరచడం హేయమైన చర్య అన్నారు. దాడి చేసి సారీ చెప్పి చేతులు దులుపుకుంటే సరిపోతుందా అని ఆయన మండిపడ్డారు. కనీసం ఆసుపత్రికి వెళ్లి జర్నలిస్టులు పరామర్శించలేదని, జర్నలిస్ట్ అంటే మరి అంత చిన్న చూపు అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ ఘటనను సీరియస్ గా తీసుకొని తక్షణమే మోహన్ బాబును అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# బీమా డబ్బులు ఇప్పిస్తానని మోసగించిన తెల్లబెల్లి సీఈవో

**- మోసపోయిన తల్లి కొడుకులు సొసైటీ భవనం ముందు నిరసన-**



కోదాడ, డిసెంబర్ 13 (నిజం చెపుతాం)ఇన్సూరెన్స్ డబ్బులు ఇప్పిస్తానని లంచంగా 20 వేలు తీసుకొని ఇన్సూరెన్స్ డబ్బులు ఇప్పించకుండా సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం తెల్లబెల్లి సీఈఓ ఇబ్బందులు పెడుతున్నాడని ఆరోపిస్తూ సొసైటీ భవనం ముందు తల్లి కుమారులు నిరసనకు దిగిన సంఘటన నడిగూడెం మండలం తెల్లబల్లి సహకార సంఘం ఎదుట చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం అనంతగిరి మండలం సింగారం కు చెందిన బుర్ర పుల్లయ్య తెల్లబల్లి సొసైటీలో సభ్యుడిగా ఉన్నాడు. కాగా పుల్లయ్య కరెంట్ షాక్ తో గురై చనిపోవడంతో పుల్లయ్యకు డబ్బులు వస్తాయని తెలబ ల్లి సీఈవో ప్రభాకర్ రావు పై అధికారులకు డబ్బులు ఇస్తే భీమా మంజూరు అవుతుందని చెప్పి పదివేల రూపాయలు లంచంగా తీసుకున్నాడు అంతేకాక పుల్లయ్య చిన్న కుమారుడి వద్ద కూడా 10 వేలు లంచం తీసుకున్నట్లు బాధితులు వాపోయారు డబ్బులు తీసుకొని ఏళ్లు గడుస్తున్నా ఇన్సూరెన్స్ డబ్బుల కోసం సీఈఓ ను సంప్రదిస్తే మీ తండ్రిపై రుణం ఉందని అది కట్టాలని మోసపూరిత మాటలు చెబుతున్నట్లు వాపోయారు డబ్బులు తీసుకుని ఏళ్లు గడుస్తున్నా భీమా డబ్బులు ఇప్పించకపోవడంతో గత్యంతరం లేక సొసైటీ భవనం ముందు తన తల్లితో కలిసి నిరసనకు దిగినట్లు చెప్పారు ఇప్పటికైనా పై అధికారులు విచారణ జరిపి సీఈఓ పై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని త ల్లి కుమారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సూర్యాపేట జిల్లా డిసిఓ కీ ఫిర్యాదు చేసిన ఫలితం లేదని అన్నారు.

# గౌతమబుద్ధ చక్రవర్తి రాష్ట్రస్థాయి పురష్కారం

**- ప్రశంసాపత్రము అవార్డు అందుకున్న భీమపంగు విజయ**



కోదాడ,డిసెంబర్ 13(నిజం చెవుతాం)రిహాబిలేషన్ గౌతమ బుద్ధ చక్రవర్తి సొసైటీ సామాజిక సాంస్కృతిక సంస్థ తెలంగాణ రాష్ట్రం 2024 సంవత్సరము 13వ వార్షికోత్సవమును పురస్కరించుకొని కట్టెకోల వెంకటేశ్వరరావు నెలకొండపల్లి బోదులబండ గ్రామం నందు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక సేవ రంగంలో విశిష్ట సేవలు అందించి ప్రజాభిమానాలు పొందుతూ స్ఫూర్తిదాయమైన వ్యక్తిత్వమును హృదయపూర్వకముగా అభినందిస్తూ. కోదాడ స్వేచ్ఛ ఉమెన్స్ ఆర్గనైజేషన్ చైర్మన్ ఫౌండరే భీమపంగు విజయ ను శాలువా తో ఘనంగా సన్మానించి వారికి నెలకొండపల్లి ఎంఈఓ చలపతిరావు, మరియు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ పన్నుపూసల సీతారాముల చేతుల మీదుగా 2024 గౌతమ బుద్ధ చక్రవర్తి రాష్ట్రస్థాయి పురష్కారం ప్రశంసా పత్రము అవార్డు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో వేల్పుల నాగమణి, కనుకుంట్ల జానకమ్మ, ఊటుకూరి రాణి, దాసరి సుభద్ర, గోనెల వెంకటమ్మ, భూక్యా సక్కు బాయమ్మ, భూక్యా విజయ, డి.నాగేంద్ర మరియు తదితరులు పాల్గొన్నారు.

# 14న లోక్ అదాలత్ రాజి మార్గమే రాజా మార్గం

**- ఎస్ఐ లక్ష్మీ నరసయ్య.**



పాలకవీడు డిసెంబర్ 13 (నిజం చెపుతాం న్యూస్):జాతీయ లోక్ అదాలత్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పాలకవీడు మండల ఎస్ ఐ లక్ష్మి నరసయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా పాలకవీడు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 14 తారీకు శనివారం రోజున జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు కావున మండల ప్రజలకు ఇదొక సువర్ణ అవకాశం కోర్టులో ఎప్పటి నుంచో పెండింగులు ఉన్న కేసులను రాజీ చేసుకొని, కొత్త జీవితాన్ని ప్రసాదించేందుకు లోక్ ఆదాలత్ పనిచేస్తుంది అని తెలిపారు. అధిక సంఖ్యలో క్రిమినల్, సివిల్ బ్యాంకులకు సంబంధించి కేసులను జాతీయ లోక్ ఆదాలత్ లో పరిష్కరించుకోవాలని, రాజీ మార్గమే రాజమార్గం అని ఎస్ ఐ లక్ష్మీ నరసయ్య సూచించారు.

# కొరవి జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ నందు విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**బొక్క వీరయ్య, కురివి దేవాలయ అయ్యగారు**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 13,( నిజం న్యూస్)కొరివి గ్రామం లోని జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ లోని పదవ తరగతి విద్యార్థులకు సుమారు 42 మంది విద్యార్థులకు తన సొంత ఖర్చుతో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించిన బుక్క వీరయ్య అయ్యగారు. గతంలోనూ కొరివికి చెందిన బుక్క వీరన్న అయ్యగారు కొరవి గ్రామానికి సంబంధించిన బొడ్రాయి ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ట ..తన సొంత ఖర్చులతో జరిపియ్యడం . మూడు నెలల క్రితం భారీ వర్షాల కారణంగా ముత్యాలమ్మ కుంటపై ఉన్న రోడ్డు కింద మట్టి మొత్తం కొట్టుకపోవడంతో . రైతులు అటు వెళ్లలేని పరిస్థితిని గమనించిన బుక్క వీరన్న అయ్యగారు తన సొంత ఖర్చులతో సీసీ రోడ్డు కింద మట్టి పోయించడం జరిగింది. ఇవాళ 42 మంది పేద విద్యార్థులకు స్టడీ మెటీరియర్స్ అంత తన సొంత ఖర్చులతో ఇవ్వడం జరిగింది.. గ్రామంలో బొడ్రాయి వేసే ముందు ఎంతోమంది కుల పెద్దలు అయ్యగారికి సన్మానం చేయడం జరిగింది. అది మర్చిపోకుండా సొంత ఖర్చులతో పనులు చేయడం చాలా సంతోషకరం అయ్యగారు.ఎల్లవేళలా గ్రామ ప్రజలందరూ మీకు తోడు ఉంటామని .ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో మీరు చేయాలనికోరుకుంటున్నాము అనే గ్రామ ప్రజలు అన్నారు.

# భయంతో కాదు ఇష్టం తో చదువుకోవాలి

**- మోటివేషనల్ స్పీకర్ అనిల్ కుమార్**



హుజూర్ నగర్ డిసెంబర్ 13 నిజం చెపుతాం న్యూస్ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని ఆ దిశగా ప్రణాళికా బద్ధంగా చదివితే పదవ తరగతిలో మంచి ఫలితాలను సాధించవచ్చని మోటివేషనల్ స్పీకర్ చిట్టెంశెట్టి అనిల్ కుమార్ తెలిపారు. శుక్రవారం హుజూర్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు, పోటీతత్వం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనీల్ కుమార్ మాట్లాడుతూ... పదవ తరగతి విద్యార్థులు పట్టుదలతో చదవాలన్నారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తూ ఉంటారని,కాబట్టి విద్యార్థులు తమ తల్లిదండ్రుల త్యాగాన్ని దృష్టిలో ఉంచుకొని, లక్ష్యసాధన దిశగా శ్రద్ధగా చదవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జయవాణి, ఉపాధ్యాయులు తాతరాజు శ్రీనివాస్, శేషగిరి, జనార్ధన్ రెడ్డి, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కొరకు ప్రభుత్వ సిబ్బంది ఇంటింటి సర్వే.

**- చెన్నూరి విజయలక్ష్మి, మానుకోట జిల్లా మహిళ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 13,( నిజం న్యూస్).మహబూబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్, ఎంపీ బలరాం నాయక్ , భరత్ చంద్ర రెడ్డి, ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు పెట్టుకున్న వారి ఇండ్లకు ప్రభుత్వ సి చిబ్బంది ఇందిరమ్మ కమిటీ సభ్యులు వార్డు కౌన్సిలర్ ప్రతి ఇంటికి తిరుగుతున్నారనీ మానుకోట మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూరు విజయలక్ష్మి తెలిపారు. ఈరోజు నుంచి సర్వే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈనెల 28 వరకు పూర్తి చేయడం జరుగుతుంది. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లువస్తాయని చెన్నూరు విజయలక్ష్మి తెలిపారు. దరఖాస్తులు పెట్టుకున్న ప్రతి ఇంటికి వచ్చి అధికారులు ఫోటోలు తీసుకొని వెళ్తున్నారు. మహబూబాద్ జిల్లా 15 వార్డులో సుందరయ్య నగర్ తండా లో ఈరోజు ఇందిరమ్మ కమిటీ సభ్యులు గవర్నమెంట్ సిబ్బంది, కౌన్సిలర్ అందరు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయడానికి కృషి చేయాలని ఆశిస్తూ ప్రతి ఒక్కరు సహకరించాలని విజయలక్ష్మి విజ్ఞప్తి చేశారు.

# బాల్య మిత్రునికి బాసటగా తోచిన సహాయం



నర్సంపేట టౌన్ రిపోర్టర్ డిసెంబర్ 13(నిజం న్యూస్ ) వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని సూరిపల్లి గ్రామంలో దుండి వేణు, తండ్రి వెంకటేశ్వర్లు చనిపోయి 10వ, రోజు సందర్భంగా ఎస్ఎస్సి బ్యాచ్ 2009-10 స్నేహితులు తమ వంతు సహాయంగా 15000 రూ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో గాడుదుల రాజశేఖర్, శీలం గణేష్, ఛిద్రబోయిన అశోక్, బత్తిని రాంబాబు, కొలిపాక గణేష్, రాకం సురేష్, మంగ సతీష్, గుజ్జునూరి రాము, పిట్టల ప్రశాంత్, పిట్టల శ్రీనాథ్, కొలిపాక సందీప్, కొలిపాక శ్రీకాంత్, పులి మురళి, బోల్ల రాజు, బొల్లబోయిన శ్రవణ్, ఎండి సమీర్, చెక్క కోటి, సిరబోయిన శ్రవణ్ బాల్య మిత్రులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి

**- సీపీఎం తొర్రూరు మండల కార్యదర్శి ఎండీ యాకూబ్.**

తొర్రూరు డిసెంబర్ 13(నిజం చెప్పుతాం)అధికారంలోకి రావడానికి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి 6 గ్యారంటీలలోని హామీలను తక్షణమే అమలు చేయాలని సీపీఎం తొర్రూరు మండల కార్యదర్శి ఎండీ యాకూబ్ డిమాండ్ చేశారు. శుక్రవారం తొర్రూరు మండలం అమ్మపురం గ్రామంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు డొనుక దర్గయ్య ఆధ్వర్యంలో ఇంటింటికి సీపీఎం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సర్వేలో ప్రజలను పది సంవత్సరాల గత ప్రభుత్వ పాలకులు ఈ నూతన ప్రభుత్వ పాలకులకు తేడాలు ఏమైనా ఉన్నాయని ప్రజలను అడుగగా గ్రామంలో సైడు కాలువలు, వృద్ధాప్య, వితంతు పెన్షన్, నూతన రేషన్ కార్డులు గృహలక్ష్మి పథకంలోని ప్రతి మహిళకు 1500 రూపాయల సమస్యలను ఒక్క ఫ్రీ బస్సు మాత్రం వర్తింప చేశారని అది మేము కూలి చేసుకుంటే గాని బ్రతకలేని స్థితిలో మేముంటే ఊర్లు తిరిగే సమయం మాకు ఎక్కడ ఉందని... ఫ్రీ బస్సు పథకం కూడా డబ్బులు ఉన్నవారికి ఉద్యోగస్తులకే ఎక్కువగా ఉపయోగపడుతుందని అన్నారు. ఎక్కువగా ఏ ప్రభుత్వం వచ్చినా అన్ని ఉన్న వారికే పథకాలు అందజే స్తున్నారని అసలు భూమిలేని వారితో పాటు కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు ప్రభుత్వాలు ఏమీ ఇవ్వడం లేదని... అంతేకాకుండా వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు ఇస్తానని చెప్పి నేటికీ ఆ హామీ ఊసేత్తకుండా కాలయాపన చేయడం సరి కాదని వెంటనే ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని అన్నారు. గ్రామంలో గత ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో ఇల్లు లేని ఏ ఒక్కరికి ఇల్లు మంజూరు చేయలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వమైన ఇండ్లు మంజూరు చేస్తుందని ఆశతో ఈ ప్రభుత్వాన్ని గెలిపించామని ఇండ్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి రెండు పడక గదుల ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయలు లబ్ధిదారునికి ప్రభుత్వమే అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ ఇంటింటికి సీపీఎం కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొమ్మనబోయిన యాకయ్య, దొమ్మటి సోమయ్య, ధరావత్ ప్రవీణ్, డొనుక యాకాంత వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# 1వ వార్డు లో అభివృద్ధి పనులు ప్రారంభించిన స్థానిక కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం..

నర్సంపేట టౌన్ రిపోర్టర్ డిసెంబర్ 13(నిజం న్యూస్ ) మున్సిపల్ నిధుల నుండి ఇట్టి పనులను గుంటీ సంజీవ ఇంటి నుండి లౌద్య విజయ ఇంటి వరకూ.గద్దె కనకయ్య ఇంటి నుండి నంది ఉపేందర్ ఇంటి వరకూ సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగింది.అని వారు అన్నారు ఈ సందర్భంగా వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం గారికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.ఈ సందర్భంగా 1వ వార్డు కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం మాట్లాడుతూ గతంలో మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గారు 1వ వార్డు అభివృద్ధి కోసమై టి యు ఎఫ్ ఐ డి సీ నిధుల నుండి 1 కోటి 60 లక్షలు రూపాయలు మంజూరు చేయించారు అన్ని అన్నారు. అభివృద్ధి పనులు ఎస్సీ రిజర్వ్ అయినందున ఎవరు టెండర్ వేయడానికి ముందుకు రాకపోతే కౌన్సిలర్ గా నా బాధ్యతగా వార్డు ప్రజలు మట్టి రోడ్లలో ఇబ్బంది పడుతున్నారు అని...నేనే అట్టి పనులకు మంద ప్రసాద అనే వ్యక్తితో 15 వేల రూపాయలు ఇచ్చి టెండర్ వేయించడం జరిగింది అన్నారు.అట్టి టెండర్ ను ఎవరైతే రద్దు చేయించినారో దయచేసి 1వ వార్డు ప్రజల తరపున పాదాభివందనం చేసి చెప్తున్నా..నా టెండర్ డబ్బులు పోయిన నాకు బాధ లేదు కానీ..మరల వేరే వారు వ్యక్తి టెండర్ వేసిన కూడా రద్దు చేయించినారు..కావున దయచేసి మీరు ఎవరైతే ఆ పని చేయాలనుకున్నారో తొందరగా రీటెండర్ వేసి 1వ వార్డు ప్రజల బాధలను గుర్తించి అట్టి పనులను వెంటనే ప్రారంభించాలని 1వ వార్డు కౌన్సిలర్ గా మమ్మల్ని వేడుకుంటున్నాను అని వారు అన్నారు.ఇట్టి కార్యక్రమంలో వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..లి



# బిట్స్‌లో ఘనంగా యానిమల్ కింగ్‌డమ్ డే వేడుకలు

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) డిసెంబర్ 13: స్థానిక భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లోని ఎల్. కె .జి విద్యార్థులు శుక్రవారం నాడు యానిమల్ కింగ్ డమ్ డే ను ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులందరూ జంతు వేషధారణలో వచ్చి, సమాజంలో జంతువుల ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఏమిటంటే విద్యార్థులలో జంతువుల పట్ల దయను కలిగి ఉండడం, అలాగే జంతువుల శబ్దాలను బట్టి జంతువును గుర్తించడం మరియు జంతువుల పరిరక్షించడం అనే అంశాలను అవగాహన కల్పించడం కొరకు ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. విద్యార్థులందరూ వివిధ రకాల జంతువుల వేషధారణలో వచ్చి జంతువు మాట్లాడితే ఎలా ఉంటుందో కళ్ళకు కట్టినట్టుగా చూపించారు. ప్రతి జంతువు తమ సాధక బాధకాలను కూడా చెప్పుకోవడం జరిగింది. కోతి వేషధారణలో ఉన్న విద్యార్థి మీరందరూ చెట్లను నరికి వేయడం ద్వారా తిండి మరియు నివాసం దొరకక మేము మీ మధ్యలోకి రావడం జరుగుతుందని తన ఆవేదనను వివరించింది. జంతువుల పట్ల దయను కలిగి ఉండి, స్నేహపూర్వకంగా ఉండాలని, హింసకు తావు లేకుండా మమ్మల్ని కూడా మీలో భాగంగా గుర్తించాలని జంతువులు తమ యొక్క ఆవేదనను వ్యక్తం చేస్తూ విద్యార్థులు అవగాహన కల్పించారు. విద్యార్థులందరూ ఈ జంతు వేషధారణలో లీనమై ఎంతో మధురంగా అవగాహన కల్పిస్తూ ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో



ముఖ్య అతిథిగా విచ్చేసిన బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ శ్రీ డాక్టర్ ఎ .రాజేంద్రప్రసాద్ రెడ్డి గారు విద్యార్థులను అభినందిస్తూ సమాజంలో ప్రతి ఒక్కరు జంతువుల పట్ల ప్రేమతో మెలగాలని ఈ సందర్భంగా వివరించారు. స్థానిక ప్రిన్సిపాల్ శ్రీ రాజేష్ కుమార్ గారు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, జంతువుల వేషధారణలో పిల్లలు చూడ ముచ్చటగా



ఉన్నారని వారికి చిన్నతనం నుండే జంతువుల పట్ల ఎలా మెలగాలో అవగాహన కలుగుతుందని అందుకే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలాజీ విద్యాసంస్థల ట్రెజరర్ ఎ. వనజ, సెక్రటరీ రాజేశ్వర్ రెడ్డి మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కురవి పోలీస్ స్టేషన్ సిబ్బంది ఔదార్యం..

**- బాలపాల గ్రామనికి చెందిన చిన్నారులు సుమలత, నాగమణి 20,000 రూపాయిల సహాయం అందజేత.**

**- కురివి పోలీస్ స్టేషన్ సిబ్బంది 10 వేలు, ఎస్సై సతీష్ 10 వేలు ఇచ్చారు.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 13, (నిజం న్యూస్).మీడియా కథనాల ద్వారా తల్లి తండ్రులు చనిపోయి, ఆర్థికంగా ఏమి లేక అమ్మమ్మ దగ్గర ఉంటున్న చిన్నారుల బాధ తెలుసుకున్న కురవి పోలీస్ సిబ్బంది అందరు కలిసి 10000 రూపాయిలు సహాయం చేయగా, ఎస్సై, సతీష్ 10000 రూపాయిలు సహాయం అందిచడం తో మొత్తం కలిపి 20000 (ఇరువదివేలు) రూపాయిలు ను వారి బ్యాంకు అకౌంట్స్ లో ఫిక్స్ డిపాజిట్ చేసి బలపాల గ్రామం చిన్నారుల ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి, వారికీ దయిర్యం చెప్పి వారికి ఫిక్స్ డిపాజిట్ చేసి బాండ్ పేపర్స్ ఫ్రూట్స్ అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రంలో ఏఎస్ఐ సదయ్య, ఏఎస్ఐ వెంకన్న, హెచ్ సివెంకటయ్య, పి సి బద్రు, పి సి బి, రమేష్, పిసి కాశీరం, పిసి యాకేష్, డబ్ల్యూ పి సి శ్రావణి గ్రామ పెద్దలు వెంకటనారాయణ, పాల్గొన్నారు.

# జిల్లా లో 09 కేంద్రాలు.. 2195 మంది అభ్యర్థులు

**- అధికారులు.. సిబ్బందికి శిక్షణ పూర్తి**

**- టీజీపీఎస్సి వెబ్ సైట్ లో అందుబాటులో అభ్యర్థుల హాల్ టికెట్లులి**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) డిసెంబర్13 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:జిల్లాలో గ్రూప్-2 పరీక్ష నిర్వహణకు మొత్తం 09 కేంద్రాలు టీజీపీఎస్సి ఏర్పాటు చేసింది. పరీక్షల విధుల నిర్వహణపై అధికారులు, సిబ్బందికి శిక్షణ పూర్తి. ఇప్పటికే అభ్యర్థుల హాల్ టికెట్లు వెబ్ సైటులో అందుబాటులో ఉంచింది. టీజీపీఎస్సి ఆద్వర్యంలో గ్రూప్-2 నిర్వహణకు కలెక్టర్ దివాకర టి.ఎస్. నేతృత్వంలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్షల విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికి ఇప్పటికే శిక్షణ అందించారు. ఏర్పాట్లు పూర్తి. టీజీపీఎస్సి ఆద్వర్యంలో గ్రూప్-2 నిర్వహణకు అధికారులు జిల్లా వ్యాప్తంగా మొత్తం 09 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి, వాటిలో కావాల్సిన సౌకర్యాలు సమకూర్చారు. ఈ పరీక్షకు జిల్లా నుంచి మొత్తం 2195 మంది అభ్యర్థులు హాజరు కానున్నారు. వీరిలో 55 మంది దివ్యంగులు అందులో 6 స్క్రిబ్స్ ఉన్నారు. అలాగే డిపార్ట్మెంటల్ అధికారులు, చీఫ్ సూపరిండెంట్లు, అబ్జర్వర్లు 26 చొప్పున నియమించారు.

### ఇవీ కేంద్రాలు..

తెలంగాణ మోడల్ స్కూల్ కాలేజ్ నియర్ మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ బండారుపల్లి, జీవంతరావుపల్లి ములుగు, బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ నియర్ మహర్షి క్యాంపస్ ములుగు, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ గట్టమ్మటెంపుల్ దగ్గర ప్రేమ్ నగర్ ములుగు, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ జిల్లా ఏరియా ఆసుపత్రి ఎదురుగా ములుగు, జిల్లా పరిషత్ హై స్కూల్ బాయ్స్ డిసిసి బ్యాంక్ ప్రక్కన ములుగు, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ బాయ్స్, డి ఆర్ డిఏ ఆఫీస్ దగ్గర జాకారం, లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ హెచ్పి గ్యాస్ ఏజెన్సీ ఎదురుగా ములుగు, బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ డిఎల్ఆర్ గార్డెన్ దగ్గర ములుగు, సదానందం హైస్కూల్ నియర్ బీపీసీఎల్ పెట్రోల్ పంప్ దగ్గర ములుగు.

### అభ్యర్థులకు సూచనలు..

పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 8.30 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 1.30 నుంచి అనుమతించడం జరుగుతుంది. పరీక్ష కేంద్రాల గేటు ఉదయం 9.30 గంటలకు, మధ్యాహ్నం 2.30 గంటలకు మూసి వేస్తారు. దీని తర్వాత పరీక్ష కేంద్రాలకు ఎవరిని అనుమతించరు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు తమ వెంట బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్నులు, ఫోటోతో కూడిన హాల్ టికెట్, ప్రభుత్వం చేజారి చేసిన ఒరిజినల్ ఫోటో ఐడి కార్డ్ తీసుకుని రావాలి. హాల్ టికెట్ పై పాస్పోర్ట్ సైజ్ ఫోటో ముద్రించి తీసుకెళ్ళాలి. ఒకే హాల్ టికెట్ ను పరీక్ష మొత్తం వినియోగించాలి.హాల్ టికెట్ లో ఫోటో సరిగ్గా లేకపోతే అభ్యర్థి 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు గెజిటెడ్ అధికారి లేదా చివర చదివిన విద్యాసంస్థ ప్రిన్సిపల్ సంతకంతో తీసుకువచ్చి పరీక్షా హాల్లో ఇన్విజిలేటర్ కు అప్పగించాలి. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి ఒక రోజు ముందు వచ్చి చూసుకోవాలి.పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్, సెల్ ఫోన్, పెన్ డ్రైవ్ ,బ్లూ టూత్ డివైసెస్, జువెలరీ, ఎలక్ట్రానిక్ గాడ్జెట్ మొదలగు సామాగ్రి తీసుకుని రావడానికి వీల్లేదు. చెప్పులు మాత్రమే వేసుకుని రావాలి. షూస్ వేసుకోవద్దు. సెల్ఫోన్ బ్లూటూత్ ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అభ్యర్థులు తీసుకువచ్చినట్లైతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారు.యోమెట్రిక్ ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు పరీక్ష హాల్ విడిచి వెళ్ళరాదు. బయోమెట్రిక్ ఇవ్వని అభ్యర్థుల ఓఎంఆర్ షీట్ వ్యాలీడ్ కాదు. బయోమెట్రిక్ విధానం ఉన్న నేపథ్యంలో అభ్యర్థులు మెహందీ టాటూ వంటివి పెట్టుకోవద్దు.ప్రతి పేపర్ సమయంలో అభ్యర్థి ఇన్విజిలేటర్ సమక్షంలో హాల్ టికెట్ పై సంతకం పెట్టాలి. మోడల్ ఓ.ఎం.ఆర్ షీట్ల ను వెబ్ సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకుని సరిగ్గా బబుల్స్ చేయడం ప్రాక్టీస్ చేయాలి. ఓ.ఎం.ఆర్ షీట్ ను సరిగా చెక్ చేసుకోవాలి. పరీక్ష ముగిసే వరకు అభ్యర్థులు పరీక్షా హాల్ ను విడిచి వెళ్లడానికి వీలులేదు.

### గంట ముందే చేరుకోవాలి...

గ్రూప్-2 పరీక్ష రాసే అభ్యర్థులు వారికీ కేటాయించిన కేంద్రానికి నిర్దేశిత సమయానికంటే గంట ముందే చేరుకోవాలి. టీజీ పీఎస్ సి నిబంధనలు కచ్చితంగా పాటించాలి. ఆయా పరీక్ష కేంద్రాల్లో ఇప్పటికే సౌకర్యాలు కల్పించాము.

# ప్రజా వ్యతిరేక బడ్జెట్ తో సామాన్యులకు ఒరిగేది శూన్యం



తొర్రూరు డిసెంబర్ 13(నిజం చెప్పుతాం) రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్ తో సామాన్యులకు ఒరిగేది శూన్యమని బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో ఆయన మాట్లాడారు. ఆర్భాటంగా ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీ తప్పితే ప్రజలకు ఒరిగింది శూన్యమన్నారు. వ్యవసాయ రంగానికి నామ మాత్రపు కేటాయింపులు తప్పితే పెద్దగా ఒరిగేందేమి లేదన్నారు. ప్రజలు చిరకాలంగా ఎదురు చూస్తున్న రేషన్ కార్డు ల పంపిణి, నిరుద్యోగులకు ఉపాధి కల్పన అలాగే విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్ అంశాల ఉసేలేదన్నారు. తెలంగాణలో మెజారిటీ ప్రజలుగా ఉన్న బిసి సంక్షేమానికి కేవలం రూ.9200 కోట్లు కేటాయించడం శోచనీయమన్నారు. ప్రధాన మంత్రి పసల్ భీమా యోజన లో చేరడాన్ని రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకంగా చెప్పుకోవడం సమంజసం కాదన్నారు. అంకురసంస్థలతో పాటు పారిశ్రామిక రంగానికి మొండిచేయి చూపిన బట్టి విక్రమార్క బడ్జెట్ ఇదేనన్నారు.ప్రజలను మోసగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు.

# మంత్రుల పర్యటనను విజయవంతం చేయండి

**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



జయశంకర్ భూపాలపల్లి టౌన్ (నిజం చెపుతాం) డిసెంబర్ 13: భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ, గణపురం మండలాలతో పాటు భూపాలపల్లి పట్టణంలో రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ శనివారం నాడు పర్యటించనున్నారని, ఇట్టి పర్యటనను విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పత్రికా ప్రకటనలో తెలిపారు. శుక్రవారం భూపాలపల్లిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భూపాలపల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన, వంద పడకల ఆసుపత్రిలో రివ్యూ, అంబేద్కర్ సెంటర్ లో ప్రజా పాలన విజయోత్సవ సభ(పబ్లిక్ మీటింగ్) కు మంత్రులు రానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ మంత్రులిద్దరి షెడ్యూల్ ను మీడియాకు వివరించారు.- ఉదయం 11 గంటలకు మంత్రులిద్దరూ హైదరాబాద్ లోని బేగంపేట ఎయిర్ పోర్టు నుండి ప్రత్యేక చాపర్ లో బయలుదేరుతారు.- ఉదయం 11:40 గంటలకు రేగొండ మండలం రామన్నగూడెం గ్రామ శివారులో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన హెలీ ప్యాడ్ వద్ద దిగి, అక్కడి నుండి మధ్యాహ్నం 12 గంటలకు భాగిర్థిపేట ఆర్చి వద్ద రూ.50 కోట్లతో ఏర్పాటు చేసిన బుద్ధారం - కొడవటంచ గ్రామం వరకు బీటీ డబుల్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ మరియు సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. - మధ్యాహ్నం 12:15 గంటలకు భూపాలపల్లిలో రూ.15 కోట్లతో 50 పడకల ఆయూష్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు.- మధ్యాహ్నం 12:30 గంటలకు రూ.130 కోట్లతో మెడికల్ కాలేజీ బిల్డింగ్ కాంప్లెక్స్ పనులకు శంకుస్థాపన చేయనున్నారు.- మధ్యాహ్నం 12:45 గంటలకు రూ.13 కోట్లతో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 3వ అంతస్తులో గదుల నిర్మాణం పనులకు శంకుస్థాపన అనంతరం మొగుళ్ళపల్లి మండలానికి 108 అంబులెన్స్ ను ప్రారంభిస్తారు. అనంతరం అక్కడే డాక్టర్లతో రివ్యూ మీటింగ్ నిర్వహిస్తారు. - మధ్యాహ్నం 1:30 గంటలకు రూ.4 కోట్లతో భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ నుండి కేటీకే 2 ఇంక్లైన్ వరకు బీటీ రోడ్డు మరియు సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. - మధ్యాహ్నం 1:45 గంటలకు భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ లో ప్రజా పాలన విజయోత్సవ సభ(పబ్లిక్ మీటింగ్)లో పాల్గొంటారు. అనంతరం అక్కడి నుండి బయలుదేరి హైదరాబాద్ కు వెళ్లనున్నారు. కావున, ఇట్టి కార్యక్రమాలన్నింటిలో కాంగ్రెస్ శ్రేణులు, అధికారులు, మీడియా మిత్రులు పాల్గొని సక్సెస్ చేయాలని ఎమ్మెల్యే కోరారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ



నర్సింహులపేట, డిసెంబర్ 13(నిజం చెపుతాం) మండల కేంద్రానికి చెందిన మిరియాల విష్ణు బుధవారం నర్సంపేటలో వివాహ వేడుక కు హాజరై మాదన్నపేట చెరువు కట్ట మీదుగా కారు ప్రయాణం చేస్తుండగా కారు చెరువు వద్ద అదుపు తప్పి చెరువులోకి దూసుకొని వెళ్లి కారు మునిగిపోయి మరణించినారు.వారి తండ్రి మిరియాల వెంకన్న, కుటుంబ సభ్యులను డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట మండల పార్టీ అధ్యక్షుడు మైదం దేవేందర్, మాజీ వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్, మండలం మాజీ యూత్ ప్రెసిడెంట్ బండి రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండబత్తిని జగదీశ్వర్, మాజీ ఉపసర్పంచ్ కర్ల నాగన్న, నరసింహారెడ్డి, అలువాల నవీన్, భారీ లింగన్న యాదవ్, మూడవత్ వెంకన్న, కొత్త రవీందర్ రెడ్డి,పటేల్ రామన్న, వెంకటేశ్వర్లు,తదితరులు ఉన్నారు.

# సమస్యల పరిష్కారానికై ఇందిరా పార్క్ ముందు జరిగే ధర్నా ను జయప్రదం చేయండి

**- జి ఎం పి ఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్.**



నర్సంపేట టౌన్ రిపోర్టర్ డిసెంబర్ 13(నిజం న్యూస్ )గొల్లకురుమల సమస్యల పరిష్కారానికై ఇందిరా పార్క్ ముందు నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ అన్నారు.శుక్రవారం రోజున వరంగల్ జిల్లా నర్సంపేట మండం లోనీ గురజాల, లక్నపల్లి,రాజపల్లి,గ్రామాలకు ఇందిరా పార్క్ ముందు నిర్వహించే ధర్నాకు సంబంధించిన కరపత్రాలను గొర్రెల పెంపకందారుల సొసైటీ అధ్యక్షులకు అందించారు, అనంతరం ముగ్గుంపురం గ్రామంలో నిర్వహించిన శ్రీబీరన్న గొర్రెల పెంపకందార్ల సొసైటీ సమావేశానికి జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గొల్లకురుమల, గొర్రెల కాపర్ల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన అన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గొల్లకురుమల అకౌంట్లోకి రెండు లక్షల రూపాయలు నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చి మొఖం చాటేసిందని ఎద్దేవా చేశారు, ఎన్నికల సందర్భంలో గొల్లకురుమల ఓట్లను ఉపయోగించుకోవడం కోసమేనా మీ హామీ అని మండిపడ్డారు,రాష్ట్రంలో, జిల్లాలో గత ప్రభుత్వం గొర్రెల పంపిణీ చేస్తదనే ఆశతో డిడిలు కట్టి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డీడీలు కట్టిన వారికి గొర్రెల పంపిణీ లో భాగంగా లబ్ధిదారుల అకౌంట్లోకి నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే డీడీలను వాపస్ చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వందని అసాహనం వ్యక్తిత్వం చేశారు, ప్రతి గ్రామంలో వెటర్నరీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న వెటర్నరీ పోస్టులను భర్తీ చేయాలని, ప్రతి సొసైటీకి మూగజీవాల మేత కోసం 10 ఎకరాల భూమిని కేటాయించాలని, ప్రమాదవశాత్తు చనిపోయిన గొల్లకురుమలకు 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, సొసైటీ భవనాల కోసం నిధులు కేటాయించాలని, తదితర డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 12న ఇందిరా పార్క్ ముందు జరిగే ధర్నాకు గొల్లకురుమలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో శ్రీ బీరన్న గొర్రెలు,మేకల పెంపకందార్ల సొసైటీ సభ్యులు కుల పెద్ద బాల కొమురయ్య మరియు రాజ్ కుమార్ , కొమ్మశివ ఎగ్గడి రవి , కుందే రాజ్ కుమార్ , కొమ్మ కటయ్య , పైడిపల్లి బాలరాజు, కొమ్మ కుమారస్వామి, కొమ్మ చంద్రమౌళి , కొమ్మ రాజ్ కుమార్, కొమ్మరాజు %ం/శీ% బాల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# రమేష్ బాబుది లా మేకర్ చరిత్ర కాదు లా బ్రేకర్ చరిత్ర....

**- వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



వేములవాడ డిసెంబర్ 13 (నిజం చెపుతాం)15 సంవత్సరాలుగా కోర్టులను భారతదేశాన్ని మోసం చేసినందుకు హైకోర్టు 30 లక్షల దండగ వేసింది.బహుషా ప్రపంచంలో ఇలాంటి కేసు ఎక్కడ ఉండకపోవచ్చు.ఈ తీర్పు వలన దేశంలో ఇలాంటి తప్పు చేయడానికి భయపడతారు.గత 15 ఏండ్ల నా సుదీర్ఘ పోరాటంలో నాకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ మరొకసారికి అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్,పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,కౌన్సిలర్లు ఇప్పపూల అజయ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,నాయకులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**- టి.టి.యు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు కొండికొప్పుల రవి**

డిసెంబర్ 12,(నిజం చెపుతాం)సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పే స్కేల్ ను వెంటనే ప్రకటించాలని టి.టి.యు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు కొండికొప్పుల రవి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.శుక్రవారం రోజున సమగ్ర శిక్ష ఉద్యోగులు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న సమ్మె శిబిరాన్ని సందర్శించి టి.టి.యు తెలంగాణ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ పక్షాన సంపూర్ణ మద్దతును తెలియజేశారు.ఈ సందర్భంగా కొండికొప్పుల రవి మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు అయిన పే స్కేల్, జీవిత భీమా , హెల్త్ కార్డులు, సమగ్ర శిక్ష మహిళా ఉద్యోగులకు ఇతర ప్రభుత్వ మహిళా ఉద్యోగుల మాదిరిగా అన్ని రకాల సెలవులు ప్రభుత్వం వెంటనే ప్రకటించి వారి జీవితాలలో ఆనందాలు, వెలుగులు నింపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.సమగ్ర శిక్ష ఉద్యోగులు చాలీచాలని వేతనంతో అత్యంత దుర్భర పరిస్థితులలో జీవనం గడుపుతున్నారని, వారికి పే స్కేల్ ప్రకటించి అందిస్తే వారు ఆనందంగా వారి వృత్తి నిర్వహణలో ప్రభుత్వానికి, ఇటు ఉపాధ్యాయులకు మధ్య వారధిగా ఉంటూ కార్యనిర్వహణలో అంకితభావంతో పాల్గొంటారని పేర్కొన్నారు.సమ్మె శిబిరాన్ని టి.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి తడుకల సురేష్, చిరంజీవి తదితరులు సందర్శించి సంపూర్ణ మద్దతును తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు



# మృతుడి కుటుంబానికి పరామర్శ



వేములవాడ ఆర్ సి, డిసెంబర్ 13, (నిజం చెపుతాం) వేములవాడ పట్టణంలోని మార్కండేయ నగర్ లో ఇటీవల మరణించిన కోడం రాజవ్వ కుటుంబాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి శుక్రవారం పరామర్శించి, బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట గుడిసె దేవరాజు, దత్తు, రవి తదితరులు ఉన్నారు.

# బీసీ సాధికారిత సంఘం జిల్లా అధ్యక్షులుగా పొలాస నరేందర్

వేములవాడ ఆర్ సి, డిసెంబర్ 13, (నిజం చెపుతాం): బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ గా, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులుగాపొలాస నరేందర్ నియామకం అయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య శుక్రవారం పొలాస నరేందర్ కు నియామక పత్రాన్ని అందజేశారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా బీసీ సాధికారిత సంఘం కన్వీనర్ గా, రాజన్న సిరిసిల్లా జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులుగా, రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం కౌన్సిల్ నిర్ణయం మేరకు మున్నూరు కాపు సత్రంలో రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బీసీ సాధికారిత సంఘం పక్షాన జిల్లా పట్టణ, మండల, గ్రామాల కమిటీలను వేయు బాధ్యతలను పొలాస నరేందర్ కు అప్పగించడం జరిగింధని తెలిపారు. బీసీల ఐక్యత కొరకు బీసీల సంక్షేమం కొరకు, బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్య, ఉపాధి పరంగా కృషిచేయాలని రాష్ట్ర సంఘం గోరవ అధ్యక్షులు కొండ దేవయ్య కోరారు.జనాభా ప్రాతిదికన బీసీల సంక్షేమం కొరకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన పొలాస నరేందర్ ను కొండ దేవయ్య శాలువాతో సన్మానించారు.అనంతరం జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ మాట్లాడుతూ తనను నియమించిన రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. బీసీల సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కులసంఘాల నాయకులు, మారం కుమార్, ఇప్పపూల అజయ్,కొండ కనుకయ్య కాన్సిలర్స్ తో పాటుగా, మైలారము రాము, కూరగాయల కొమురయ్య, ఇళ్ళందుల వెంకటేశం, సిహెచ్ రామస్వామి గౌడ్, తుపుకారి సత్తయ్య, దువ్వాక గంగాధర్,సాగరం రాజు, ఉయ్యాల భూమయ్య,కనపర్తి సుధాకర్,కుంభం రవీందర్,కత్రోజు జ్ఞానేశ్వర్, దురిసేటి నాగరాజు,కూర రవీందర్,మ్యాన రాజేష్, చింతలతాణ దేవయ్య,ఉప్పుల భూమయ్య,గోనెల సత్తయ్య గౌడ్,ఎన్నం ఎల్లయ్య,పిట్టల అంజి, ఓన్నారపు దేవయ్య, శ్రీధర్ లతో పాటు పలువురు వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల సర్వే



వంగూరు డిసెంబర్ 13 ( నిజం చెపుతా%శీ%)నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలం వెంకటాపూర్ గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో భాగంగా గ్రామంలోని అర్హులైన లబ్ధిదారుల ప్రక్రియలో భాగంగా సీనియర్ అసిస్టెంట్ మోతీలాల్ ,ఆపరేటర్ శ్రీకాంత్ వారి ఆధార్ కార్డులను చెక్ చేసి వారి ఇళ్ల స్థలాలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కరుణాకర్ రెడ్డి, రజిత, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రిసిటీ బోర్డును ప్రైవేటుపరం చెయ్యొద్దని కార్మికుల నిరసన...



గండిపేట్, డిసెంబర్ 13 (నిజం చెపుతాం): ఉత్తరప్రదేశ్, చండీగఢ్ రాష్ట్రాలలో ఎలక్ట్రిసిటీ బోర్డును ప్రైవేటుపరం చేయడానికి వ్యతిరేకిస్తూ ఈ ఈ ఎఫ్ ఐ ఆల్ ఇండియా కమిటీ పిలుపుమేరకు మెహిదీపట్నం డివిజన్ సెంట్రల్ కమిటీ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు రాజేశ్వర్, శంకర్ నాయక్, నందీశ్వర్ రెడ్డి, జగత్ రాజులు మాట్లాడుతూ ప్రైవేట్ పురం చేస్తే మరింత ఎలక్ట్రిసిటీ సంస్థ నష్టాల్లో కూరుకు పోతుందని వారు ఆరోపించారు. ఎలక్ట్రిసిటీ బోర్డును ప్రైవేట్ పరం చేయకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించండి..



### - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్ నగర్ నిజం చెపుతాం డిసెంబర్ 13 రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం ఎంపీడీఓ సమావేశ మందిరంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే అవగాహన సదస్సుకు షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. గ్రామంలో అధికారులు సర్వే చేస్తున్న క్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుల యొక్క సూచనలను, గ్రామ పెద్దలకు సూచనలను, సలహాలను పరిగణలోకి తీసుకొని సర్వే చేస్తే గ్రామాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవానికి ఇండ్లు దక్కేటట్టు ప్రణాళిక బద్ధంగా నిష్పక్షపాతంగా సర్వే చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొందుర్గ్ మండలం కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి, ఫరూఖ్ నగర్ మండల ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్, పురుషోత్తం రెడ్డి, ఎంపీడీవోలు ఎంపీఓలు ,హౌసింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మరియు కార

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గుర్తించాలి

### - మండల అభివృద్ధి అధికారి పద్మావతి...

మాడ్గుల డిసెంబర్ 13 (నిజం చెపుతాం): ఈ నెల చివరి వరకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గుర్తించాలని శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం సమావేశం హాల్ లో జరిగిన పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో మండల అభివృద్ధి అధికారి పద్మావతి కార్యదర్శులకు సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 31న మండలంలోని ఆయా గ్రామాలలో ఇందిరమ్మ కమిటీల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించి నిజమైె లబ్ధిదారులను గుర్తించి ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి వేజన్న తో పాటు ఆయా గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రునికి చేయూత



మాడ్గుల డిసెంబర్ 13 (నిజం చెపుతాం): మండలంలోని సుద్దపల్లి గ్రామానికి చెందిన గ్యార నరసింహ (నందు) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం విధితమే. మృతుని కుటుంబం ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న తరుణంలో ఆయనతో పాటు చదువుకున్న బాల్యమిత్రులు 13 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందజేసినట్లు ఆ గ్రామ మాజీ సర్పంచ్ నరసింహ తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్జ సత్యం గౌడ్, ఏర్పుల రామకృష్ణ, గ్యార అంజయ్య, గ్యార శ్రీకాంత్, గ్యార అంజయ్య, గ్యార రాకేష్, బన్నీ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పదవులు ఎవరికి అగ్ర నాయకులకా లేదా సామాన్య కార్యకర్తలకే నా ఎవరికి దక్కుతాయో చూద్దాం

### - కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన కార్యకర్త పసుల వెంకటి.!

### - తక్కువ కులాల వారిని పట్టించుకోకపోవడం ఎంతవరకు సమన్వయం




ఇల్లంతకుంట డిసెంబర్ 13(నిజం చెపుతాఇల్లంతకుంట మండలం, పెద్ద లింగాపూర్ గ్రామానికి చెందిన ఒక దళిత కుటుంబంలో పుట్టి,విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీ పై ఉన్న ఇష్టంతో యువజన నాయకుడిగా పార్టీలో క్రియాశీలకంగా పనిచేసి ఒకప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తో పాదయాత్ర సైతం చేసిన నాయకుడు పసుల వెంకటి. ఒకానొక సమయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నేరెళ్ల నియోజకవర్గం నుండి2004 లో ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి టిక్కెట్ ఆశించిన సందర్భంలో కొన్ని పరిణామాల మధ్య తనకు టిక్కెట్ రాలేదు కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు తనదైన శైలిలో పార్టీకి సేవలు అందించి పార్టీ అధికారంలోనికి వచ్చిన తర్వాత అప్పటి నేరెళ్ల ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య ఆధ్వర్యంలో నర్మలనుండి హైదరాబాద్ సచివాలయం వరకు పాదయాత్రలో పాల్గొనడం జరిగింది అప్పటి మానకొండూరు నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆరేపల్లి మోహన్ హయాంలో ఆయనతో కలిసి పనిచేయడం జరిగినది. అంతేకాకుండా ఆ సమయంలో అనేక ప్రభుత్వ పథకాలపై అవగాహన ప్రజలకు కల్పించి ప్రజల్లోనికి తీసుకు పోయినారు. ఆ తర్వాతకాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయి పిరికెడు మంది కార్యకర్తలు ఉన్నప్పటికీ, ఎక్కడ కూడా తమ ఆత్మ సైర్యం కోల్పోకుండా ధైర్యంగా నిలబడి అనేక ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు తెలుపుతూ ముందుకు సాగుతూ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ తన ప్రయాణాన్ని కొనసాగించినాడు. ఈ క్రమంలో 10 సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కూడా ఎక్కడ కూడా వెనుకడుగు వేసి భయపడిన సందర్భాలు లేకుండా, పార్టీలో తక్కువ మంది కార్యకర్తలు ఉన్నా కూడా హుందాగా ఉంటూ, అప్పటి స్థానిక ఎమ్మెల్యేను కూడా ఎదిరించి పోరాడిన నాయకుడు పసుల వెంకటి. ప్రస్తుత మంత్రి పొన్నం ప్రభాకర్ సిరిసిల్ల జిల్లాలో చేపట్టిన పాదయాత్రలో కూడా పాల్గొని ఆయనకు సహకరించడం జరిగినది. ప్రస్తుత ముఖ్యమంత్రి పాదయాత్రలో కూడా పాల్గొనడం జరిగింది అంతేకాకుండా వేములవాడ కమాన్ వద్ద ముంపు గ్రామాల ధర్నాకు వెళ్లినప్పుడు పోలీసులతో దెబ్బలు తినడమే కాకుండా, పోలీసులు తమను డీసీఎం వ్యాన్ లో ఇసిరి వేయడం జరిగినది. అప్పుడు కూడా ఆత్మస్థైర్యం కోల్పోకుండా ధైర్యంగా ఉండి పార్టీని వీడకుండా కాంగ్రెస్ పార్టీ తమ జీవితం, తన ఊపిరిగా భావించి మళ్లీ అధికారం కోసం పాదయాత్ర మొదలుపెట్టిన రాహుల్ గాంధీతో కూడా పాదయాత్ర చేసిన ఘనత పసుల వె%శీ%కటి,తనపై ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 24 కేసులు నమోదు కావడం జరిగినది. ప్రస్తుత నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,డిసిసి అధ్యక్షులుగా పనిచేసినన్ని రోజులు తమ వెంట నడిచి ఇటు కాంగ్రెస్ పార్టీ, అటు కవ్వంపల్లి సత్యనారాయణ ఎమ్మెల్యే గెలుపు పొందడానికి అహర్నిశలు శ్రమిస్తూ ఒకానొక సందర్భంలో తాను కేసుల పాలు ,జైలు పాలు ఐన సందర్భాలు కూడా ఉన్నాయి. కావున ఒక నిక్కచ్చైన కాంగ్రెస్ కార్యకర్తగా పని చేసిన నాయకుడిని అధిష్టానం గుర్తించకపోవడం చాలా బాధాకరం. అగ్రవర్ణ కులాలకే ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. చిన్న చితక కులాలపై తక్కువ ప్రాధాన్యత చూపించడానికి కారణం ఏమిటీ, అగ్రవర్ణ కులాలకు చెందిన వారే నాయకులుగా చెలామణి అవుతూ వారే ఎదగాల. చిన్న కులాల వారిని నిత్యం జండా మోసే బానిసలుగానే ఉండాలా.వీరు ఉన్నత పదవులు పొందుతూ, ఎందుకు నాయకులుగా ఎదగకూడదు.పార్టీలోని ప్రతి చిన్న కులానికి చెందిన కార్యకర్తలది ఇదే ఆవేదన కావున అగ్రవర్ణ కులాలకు పెద్ద పీట వేసి వారికి ప్రాధాన్యత ఇచ్చి తక్కువ కులాల వారిని పట్టించుకోవడం వలన తగిన మూల్యమే చెల్లించుకున్నది కావున ఆ ప్రభుత్వం చేసిన పొరపాటు ప్రభుత్వంలో జరగకుండా చూసి అట్టడుగు వర్గాల నాయకులను కార్యకర్తలను గుర్తించి తగిన ప్రాధాన్యత కల్పించి అర్హులైన ప్రతి ఒక్కరికి నామినేటెడ్ పదవులతో పాటు వివిధ పదవులను ఇచ్చి వారికి అండగా నిలబడాలి.

## బీసీ సాధికారిత సంఘం జిల్లా అధ్యక్షులుగా పొలాస నరేందర్

వేములవాడ ఆర్ సి, డిసెంబర్ 13, (నిజం చెపుతాం): బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ గా, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులుగాపొలాస నరేందర్ నియామకం అయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య శుక్రవారం పొలాస నరేందర్ కు నియామక పత్రాన్ని అందజేశారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా బీసీ సాధికారిత సంఘం కన్వీనర్ గా, రాజన్న సిరిసిల్లా జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులుగా, రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం కౌన్సిల్ నిర్ణయం మేరకు మున్నూరు కాపు సత్రంలో రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బీసీ సాధికారిత సంఘం పక్షాన జిల్లా పట్టణ, మండల, గ్రామాల కమిటీలను వేయు బాధ్యతలను పొలాస నరేందర్ కు అప్పగించడం జరిగింధని తెలిపారు. బీసీల ఐక్యత కొరకు బీసీల సంక్షేమం కొరకు, బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్య, ఉపాధి పరంగా కృషిచేయాలని రాష్ట్ర సంఘం గోరవ అధ్యక్షులు కొండ దేవయ్య కోరారు.జనాభా ప్రాతిదికన బీసీల సంక్షేమం కొరకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన పొలాస నరేందర్ ను కొండ దేవయ్య శాలువాతో సన్మానించారు.అనంతరం జిల్లా అధ్యక్షులు పోలాస నరేందర్ మాట్లాడుతూ తనను నియమించిన రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. బీసీల సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కులసంఘాల నాయకులు, మారం కుమార్, ఇప్పపూల అజయ్,కొండ కనుకయ్య కాన్సిలర్స్ తో పాటుగా, మైలారము రాము, కూరగాయల కొమురయ్య, ఇళ్ళందుల వెంకటేశం, సిహెచ్ రామస్వామి గౌడ్, తుపుకారి సత్తయ్య, దువ్వాక గంగాధర్,సాగరం రాజు, ఉయ్యాల భూమయ్య,కనపర్తి సుధాకర్,కుంభం రవీందర్,కత్రోజు జ్ఞానేశ్వర్, దురిసేటి నాగరాజు,కూర రవీందర్,మ్యాన రాజేష్, చింతలతాణ దేవయ్య,ఉప్పుల భూమయ్య,గోనెల సత్తయ్య గౌడ్,ఎన్నం ఎల్లయ్య,పిట్టల



అంజి, ఓన్నారపు దేవయ్య, శ్రీధర్ లతో పాటు పలువురు వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత అంబులెన్స్‌తో నిరుపేదలకు మేరుగైన సౌకర్యం

### - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి..



మాడ్గుల డిసెంబర్ 13 (నిజం చెపుతాం) మారుమూల ప్రాంతంలో ఉన్న మాడ్గుల మండలంలోని గ్రామాలలో అత్యవసర వైద్య సేవలు అవసరం ఉన్నపుడు 108 అంబులెన్స్ సేవలను వినియోగించుకునేందుకు గాను మాడ్గుల మండలానికి ముఖ్యమంత్రి బంధువులతో పాటు అందరి సహకారంతో అంబులెన్స్ మంజూరు అయిందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం మాడ్గుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అంబులెన్స్ వాహనా న్ని శాస్త్ర యుక్తంగా పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఆరోగ్య కేంద్రంలో రెగ్యులర్ పోస్టులు ఖాళీగా ఉండటంవల్ల వైద్య సేవలు సక్రమంగా అందడం లేదని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలో గత ప్రభుత్వంలోని పాలకులు వైద్య సేవలు అందిస్తున్నట్లు ప్రచార ఆర్భాటం చేశారు కానీ ఎక్కడ అమలు చేయలేదని నేడు ముఖ్యమంత్రి సహకారంతో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహారావు తోడ్పాటుతో కల్వకుర్తి, ఆమనగల్లు లో ఆసుపత్రుల స్థాయి పెంచి పనులను వేగవంతంగా చేయిస్తున్నట్లు చెప్పారు.మాడ్గుల 30 పడకల ఆసుపత్రిని మంజూరు చేయించేందుకు కృషి చేస్తున్నామని త్వరలోనే పరిపాలన అనుమతులు వస్తాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ చైర్మన్ యాట గీత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఏఎంసీ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి,ఫ్యాక్స్ చైర్మన్ సూదిని తిరుమల్ రెడ్డి, మాడ్గుల విజయ డైరీ చైర్మన్ బొజ్జ సాయి రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్లు బొజ్జ జగ్పాల్ రెడ్డి, కొప్పుల జగన్ గౌడ్, వెంకటయ్య గౌడ్, ఏఎంసీ డైరెక్టర్లు పల్లె జంగయ్య గౌడ్, ఉడుతల యాదయ్య గౌడ్, జల్ల రమేష్ గౌడ్, సంపత్ కుమార్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూదిని కొండల్ రెడ్డి,సూదిని శ్రీనివాస్ రెడ్డి, అన్నేపాక జంగయ్య,కాట్ల యాదయ్య గౌడ్, మిద్దె రాములు,గొర్రె రవీందర్ రెడ్డి, పులిగంటి లక్ష్మయ్య, కొత్త పాండు గౌడ్, మాజీ ఎంపీటీసీ దేవయ్య గౌడ్, గౌని నారాయణ గౌడ్, సామల నిరంజన్ గౌడ్,ఆర్ఎంపి వైద్యుడు అన్నేపాక విజయ్ కల్వకుర్తి యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజమోని దళపతి గౌడ్,మాడ్గుల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బాబా లతోపాటు అధికారులు, తాసిల్దార్ వినయ్ సాగర్, మండల అభివృద్ధి అధికారి పద్మావతి, సీఐ జగదీష్ , మండల విద్యాధికారి సర్దార్ నాయక్, మండల పంచాయతీ అధికారి వేజన్న, మాడ్గుల, ఇర్విన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లతో పాటు వైద్య సిబ్బంది,గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.

## ఆర్.అండ్.బి. శాఖ నిర్లక్ష్యమా.. పాలకుల వైఫల్యంమా ..?

### - నిధులు వస్తున్న.. రహదారి కష్టాలు
### - ప్రజా ధనం ఎవరు సొంతం
### - ప్రశ్నించని ప్రతిపక్షాలు..
### - పట్టించుకోని పాలకులు
### - అధికారులు ఇకనైనా మొద్దు నిద్ర వీడతారా..
### - సామాజిక కార్యకర్త లాయర్ కర్నే రవి





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: డిసెంబర్ 13 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సింగరేణి ఉపరితల గల నుండి భద్రాద్రి పవర్ ప్లాంటుకు బొగ్గును సరఫరా చేసే లారీల ద్వారా మణుగూరు, ఏటూరు నాగా రం ప్రధాన రహదారి ప్రమాదకరంగా మారిందని, సామాజిక కార్యకర్త , లాయర్ కర్నే రవి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మీడియాకు ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు.రోజుకు 16000 టన్నుల బొగ్గును సరఫరా చేసేందుకు వందలాది భారీ వాహనాలు రాకపోకలకు తోడు ఇసుక ర్యాంపుల నుండి 24 గంటలు ఇసుకను రాష్ట్రవ్యాప్తంగా ఈ రహదారి ద్వారానే వాహనాలు రాకపోకల రద్దీలో ఇసుక లారీలు, బొగ్గు లోడు లారీల కారణంగా నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా యన్నారు . విలువైన ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నా, రహదారుల శాఖ నిర్లక్ష్యం కాదా అని ఆయన ప్రశ్నించారు. నిధులు వస్తున్న ప్రజలను రహదారి కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయన్నారు. పూర్తిగా గుంతల మయమైన రహదారి ప్రయాణం ప్రజలకు ప్రాణ సంకటంగా మారిందన్నారు. ఈ రహదారిపై నిత్యం ప్రయాణించే అధికారుల కు, ప్రజా ప్రతినిధులకు ప్రజల కష్టాలు కనిపించడం లేదా అని ధ్వజం మేత్తరు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి రహదారి మరమతుల కోసం విడుదలయ్యే నిధులు ఎటువైపు పోతున్నా యని ప్రశ్నించారు. ప్రజాదానం ఎవరి జేబులో నిండుతున్నాయ న్నారు. రహదారి పూర్తిగా ధ్వంసం అయిన ప్రశ్నించాల్సిన ప్రతిపక్షాల గొంతులు ఎందుకు మూగబోయాయో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.రహదారి కష్టాలపై పలుమార్లు జిల్లా ఆర్ అండ్ బి అధికారులకు, జిల్లా కలెక్టర్ కు పలుమార్లు వినతి పత్రాలు సమర్పించడంతో స్పందించిన ఆర్ అండ్ బి అధికారులు టెండర్ ప్రక్రియ నిర్వహించి నాలుగు నెలల గడుస్తున్నా మరమ్మతులు చేయకుండా చోద్యం చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజల ప్రాణాలంటే వారికి లెక్క లేకుండా పోయిందని విమర్శించారు. అధికారులకు జీతాల మీద శ్రద్ధ ప్రజల ప్రాణాల మీద లేదా అని, ప్రజల ఓట్లతో గద్దెనెక్కిన పాలకులకు రహదారుల కష్టాలు పట్టవా అన్నారు.వాహనదారుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని సత్వరమే మణుగూరు ఏటూరునాగారం ప్రధాన రహదారిని బాగు చేయాలని, లేని పక్షంలో ప్రజలను సమీకరించి రహదారి దిగ్బంధనం చేస్తామని హెచ్చరించారు.

# సంక్రాంతి నాటికి ఇందిరమ్మ ఇంటి నిర్మాణ నమూనా పూర్తి

- రాష్ట్రంలో 580 ఇందిరమ్మ ఇళ్ల మోడల్ హౌస్ నిర్మిస్తున్నాం
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతి వివరాలు యాప్ లో నమోదు
- డిసెంబర్ చివరి వరకు ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల వివరాల సేకరణ పూర్తి
- రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడమే లక్ష్యం
- కూసుమంచి పర్యటనలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

పాలేరు డిసెంబర్ 13 నిజం చెప్పుతం న్యూస్,, కూసుమంచి రాబోయే సంక్రాంతి నాటికి కూసుమంచి మండలంలో మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి అవుతుందని తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి కూసుమంచి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో రూ. 5 లక్షల రూపాయల అంచనా విలువతో చేపట్టనున్న ఇందిరమ్మ ఇళ్లు మోడల్ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడిచిన నేపథ్యంలో ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్, రాజధాని హైదరాబాద్ లో ఘనంగా ఉత్సవాలు జరుపుకున్నామని, ఇందులో భాగంగా రాబోయే నాలుగు సంవత్సరాలలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం నెరవేర్చేందుకు డిసెంబర్ 5న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా యాప్ ప్రారంభించుకున్నామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 80 లక్షల మంది ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం దరఖాస్తు చేసుకున్నారని, వీటిలో అర్హులైన దరఖాస్తులను ఎంపిక చేసి మొదటి విడత ప్రభుత్వం మంజూరు చేసే నాలుగున్నర లక్షల ఇండ్ల క్రింద ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా పేదలు ప్రస్తుతం నివసించే గుడిసె, షెడ్డు, టార్పాలిన్ కవర్ ఇళు ఫోటో తీసుకొని వివరాలు నమోదు చేయడం జరుగుతుందని, యాప్ లో నమోదు చేసిన వివరాల ప్రకారం బహు పేదలను ఎంపిక చేసి మొదటి విడత లబ్ధి చేకూరుస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల క్రింద సొంత ఇంటి స్థలం ఉన్నవారికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం 4 విడతలలో అందుతుందని, ఫౌండేషన్ వేసిన తర్వాత లక్ష రూపాయలు, కిటికిల స్థాయికి చేరగానే లక్షా పాతిక వేలు, స్లాబ్ దశ చేరిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు, ఇండ్లు పూర్తి చేసిన తర్వాత మరో లక్ష రూపాయల సహాయం అందుతుందని, ప్రతి దశలో ఇంటి నిర్మాణ పురోగతి వివరాలు ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం నమూనాల నిర్మాణం కోసం మొదట డోర్నకల్ నియోజకవర్గంలోని ఎంపీడీవో కార్యాలయంలో శంకుస్థాపన చేయడం జరిగిందని, కూసుమంచి మండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మరో నమూనా ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశామని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోని మండల కేంద్రాల్లో ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌస్ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 580 ఇందిరమ్మ మోడల్ హౌస్ ఇండ్లు నిర్మిస్తామని అన్నారు. సంక్రాంతి నాటికి కూసుమంచి మండల కేంద్రంలోని మోడల్ హౌస్ నిర్మాణం పూర్తవుతుందని అన్నారు.మోడల్ హౌస్ ను పరిశీలించి తక్కువ ధరతో నాణ్యతతో ఇల్లు ఎలా కట్టాలో పేదలు పరిశీలించి వారి స్థలాలలో నిర్మించుకోవాలని మంత్రి సూచించారు. ఇంటిలో నివసించే ప్రజలే నిర్మాణం చేసుకునేలా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, 3 లక్షలకు పైగా ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల వివరాలు సేకరణ జరిగిందని, డిసెంబర్ చివరి వరకు ప్రతి దరఖాస్తుదారుని వివరాలు సేకరణ పూర్తవుతుందని అన్నారు.గతంలో దరఖాస్తు చేసుకొనని కుటుంబాలు ఉంటే ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు సమర్పించవచ్చని, గతంలో దరఖాస్తు చేసుకున్న వారు మరణిస్తే, ఆ కుటుంబ సభ్యులు దరఖాస్తు సమర్పించాలని మంత్రి తెలిపారు. వివిధ కారణాలు చూపి ప్రజలకు ఇండ్లు ఎగ్గొట్టే ఉద్దేశం ప్రజా ప్రభుత్వానికి లేదని, రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇండ్లు తగ్గకుండా నిర్మించాలని ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సామాగ్రి ఎటువంటి ఇబ్బంది రాకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. పేదవాడి చిరకాల కోరిక సొంతింటి కలను నెరవేర్చే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి అన్నారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్ల డెమో యూనిట్ నిర్మిస్తున్నందున చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ ద్వారా 3 లక్షల 57 వేల 869 మంది ఇందిరమ్మ ఇండ్ల కోసం అర్జీలు పెట్టుకున్నారని, 16 శాతం మేర ఈ దరఖాస్తుల స్క్రూటిని పూర్తయిందని, మంత్రి ఆదేశం మేరకు డిసెంబర్ నెలాఖరు వరకు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన పూర్తవుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా జరగాలని మంత్రి ఆదేశించారని, క్షేత్రస్థాయిలో వాస్తవిక పరిస్థితులను గమనించి నిరుపేదలైన అర్హులకు మొదటి విడతలో ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. నెల రోజుల వ్యవధిలో ఇందిరమ్మ ఇండ్ల డెమో యూనిట్ నిర్మాణం పూర్తి చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నమూనా నిర్మాణం దగ్గర మేస్త్రీ లకు వర్క్ షాప్ పెట్టి నాణ్యమైన ఇండ్ల నిర్మాణంపై శిక్షణ అందించేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో వర్గాలు, కులాలు, మతాలకతీతంగా ప్రతి ఒక్కరికి సొంత ఇళ్ళు ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు నిర్విరామంగా కృషి చేస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్లు సీతారాములు, హరినాథ బాబు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మండల ప్రత్యేక అధికారిణి శ్రీలత, హౌజింగ్ ఇఇ శ్రీనివాసరావు, పీఆర్ ఈఈ వెంకట్ రెడ్డి, కూసుమంచి మండల ఇన్ చార్జ్ తహసీల్దార్ కరుణశ్రీ, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## చట్టాలపై అవగాహన కల్పిస్తున్న హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం



తల్లాడ డిసెంబర్ 13 (నిజం చెప్తాం) డిసెంబరు 24వ తేదీ ఖమ్మం జిల్లాలోని కలెక్టర్ ఆఫీస్ నందు జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయటం జరుగుతున్నది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ అండ్ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీ చంద్రశేఖర రావు గారిని ఆహ్వానిచ్చినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం ఈ కార్యక్రమంలో నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బొడ్డపాటి దాసు తెలంగాణ స్టేట్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ శ్రీమతి ఎనుముల రుక్మిణి , హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ శ్రీ తేల్లూరి చిన్న ఏసు, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ కన్వీనర్ మంచు కిరణ్ కుమార్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆ దూరి కృష్ణవేణి తదితరులు పాల్గొనడం జరిగినది

## జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్'కు ఎన్నికైన విజేతలను అభినందించిన ఎమ్మెల్యే తెల్లం



భద్రాచలం డిసెంబర్ 13 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ప్రముఖ 4 ట్యాన్ జిమ్ నిర్వాహకుల సమన్వయం తో "ఇండియన్ పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్"వారి సారధ్యంలో జరిగిన పవర్ లిఫ్టింగ్ క్రీడా పోటీల లో అత్యున్నత ప్రతిభ కనబరచి జాతీయ స్థాయిలో ఎన్నికవడంతో పాటుగా బంగారు పతకాలు సాధించిన భద్రాచలం 4 ట్యాన్ ఫిట్నెస్ క్లబ్'నందు శిక్షణ పొందిన అభ్యర్థులనుప్రత్యేకంగాఅభినందించిఆత్మీయశుభాకాంక్షలు అందజేసిన నియోజకవర్గ శాసనసభ్యులు తెల్లం వెంకటరావు.ఈ కార్యక్రమంలో 4 ట్యాన్ ఫిట్నెస్ క్లబ్ భద్రాచలం నిర్వహకు లు, స్థానిక మండల నాయకులు, ప్రముఖులు,అలాగే పతకాలు సాధించిన రామ్ మోహన్ రావు, ఉత్తేజ్, సిద్ధూ మరియు కోచ్ ప్రతినిధులు మిథున్ పి జె,శరత్, వేణు,రాహుల్, పవన్-పండు తదితరులు పాల్గొన్నారు.

## తూమువెంకటేశ్వరరావు చిత్రపటానికి నివాళులనిర్పించిన ఉమ్మడి ఖమ్మం జిల్లాఎమ్మెల్సీ తాతామధుసూదన్



భద్రాచలం డిసెంబర్ 13 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణ ప్రముఖులు అడుసిమిల్లి జగదీష్ మామయ్య తూము వెంకటేశ్వరరావు (తాతయ్య) సోమవారం మరణించడం జరిగింది. భద్రాచలం పట్టణంలోని శాంతినగర్ లో తాతయ్య స్వగృహం నందు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తాతయ్యచిత్రపటానికి పూలమాలవేసినివాళు లర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకుసంతాపాన్నితెలిపారు.నివాళు లర్పించినవారిలో బి.ఆర్.ఎస్.పార్టీ నియోజకవర్గ నాయకులురావులపల్లి రాంప్రసాద్ ,మానే రామకృష్ణ, మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, మండల నాయకులు అయినాల రామకృష్ణ , కొల్లం జయ ప్రేమ్ కుమార్, కోలా రాజు,గుంజ ఏడుకొండలు, వల్లూరుపల్లి వంశీకృష్ణ, రామకొండ రెడ్డి,మల్లెల రవిచంద్ర, ఖమ్మం జిల్లా పార్టీ నాయకులు బెల్లం వేణు, శ్రీనివాసరావు ,సోషల్ మీడియా అధ్యక్షులు ఇమంది నాగేశ్వరరావు, యువ నాయకులు బద్ది బాబి,డానియల్ ప్రదీప్, నాయకులు అంబటి కర్ర కృష్ణ. తెలుగుదేశం నాయకులు కొడాలి శ్రీనివాస్,తదితరులు ఉన్నారు.

## మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి- సిఐటియు




భద్రాచలం డిసెంబర్ 13 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తూ అప్పుల పాలవుతున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎంఈఓ తోట మల్ల రమకి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు, నాయకులు నకరికంటి నాగరాజు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల రూపాయల వేతనం చెల్లిస్తామని మేనిఫెస్టోలో పెట్టి అధికారం చేపట్టాక దానిని విస్మరిస్తున్నారు అనివిమర్శించారు. అదేవిధంగా కోడుగుడ్డు ధర మార్కెట్లో ఏడు రూపాయలు పలుకుతుంటే ప్రభుత్వం ?5 చెల్లిస్తుందని ఆ డబ్బులు కూడా సమయానికి ఇయ్యక 8 నెలలుగా పెండింగ్లో పెడుతుందనివిమర్శించారు. కార్మికుల పస్తులు ఉంటూ పిల్లలకు వండి పెట్టాలా అని ఈ సందర్భంగా నాగరాజు ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారులు స్పందించి మధ్యాహ్న భోజన కార్మికసమస్యలుపరిష్కరించకపోతే సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్.కార్యాలయంముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మిడ్ డే మీల్స్ నాయకురాలు పిలక శివకుమారి సిఐటియు నాయకులు అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ బూత్ స్థాయిలో బీజేపీని బలోపేతం చేస్తాం

- జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్

భద్రాచలం డిసెంబర్ 13 నిజం చెబుతాం న్యూస్ ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:కుంజా ధర్మా నివాసం వద్ద భద్రాచలం మండల బిజెపి అధ్యక్షులుములిశెట్టిరామ్మోహన్రావు,అధ్యక్షతన జరిగిన భద్రాచలం నియోజకవర్గస్థాయి బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షుల సమావేశంలో నూతనంగా ఎన్నికైన పోలింగ్ బూత్ అధ్యక్షులనుపూలమాలలతో సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్నభద్రాద్రి కొత్తగూడెం బిజెపి జిల్లా అధ్యక్షులురంగా కిరణ్ మాట్లాడుతూకేవలం సంవత్సర కాలంలోనే మన తెలంగాణలో ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం తన నిరంకుశత్వ, నియంతృత్వ విధానాలతో తీవ్ర ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటున్నదని, అలానే గత బిఆర్ఎస్ పార్టీని కూడా నమ్మే పరిస్థితుల్లో తెలంగాణ ప్రజలు లేరని, కావునా రానున్నది బిజెపి ప్రభుత్వమేనని, అందుకు ఇప్పటినుంచే బిజెపి కార్యకర్తలు పోలింగ్ బూత్ స్థాయి నుండి పార్టీ అభివృద్ధికి కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ అంతర్గత ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీ భరత్ గౌడ్ మాట్లాడుతూ బిజెపి పార్టీలో కష్టపడి పని చేసే కార్యకర్తలను ఎల్లప్పుడూ పార్టీ గుర్తించి వారికి అండగా ఉంటుందని, కేవలం కార్యకర్తల కృషి వలనే కేంద్రంలో మూడోసారి అధికారంలోకి రాగలిగామని, అలానే తెలంగాణ రాష్ట్రంలో కూడా అధికారంలోకి రావాలంటే మనం ఇప్పటి నుంచే పోలింగ్ బూత్ స్థాయి నుంచి పార్టీని పటిష్ట పరుస్తూ, అందరం కలిసి సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, కొత్తగా ఎన్నికైన పోలింగ్ బూత్ అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సభ్యత్ ఇంచార్జ్ శ్రీ రాజేష్, బిజెపి జిల్లా క్రియాశీలక సభ్యత్వం ఇంచార్జ్ కొదమసింహంపాండురంగచార్యులు,బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మా, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, సీనియర్ నాయకులు నిడదవోలు నాగబాబు, మండల ప్రధాన కార్యదర్శిలు చెల్లుబోయిన వెంకన్న, ముత్యాల శ్రీనివాస్, ట్రిపుల్ఎక్స్ చక్రవర్తి, జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పీసీ కేశవ్, ఓబీసీ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ దేవరపల్లి వెంకటేశ్వర్లు, గిరిజన మోర్చ మండల అధ్యక్షులు పేరం ఉపేందర్, మండల ఉపాధ్యక్షులు అల్లాడ వెంకట సుబ్బారావు, సూరత్ సుదర్శన్, గడ్డం శ్రీహరి, యువ మోర్చ మండల అధ్యక్షులు అన్నెం సాయి లక్ష్మణ్, యువ మోర్చ జిల్లా కార్యదర్శి అన్నం హరీష్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు ముత్యాల చంద్రశేఖర్, మండల కార్యదర్శిలు వనమా వెంకన్న, తలసాని శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.



# నూతన గ్రామపంచాయితీ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ డిసెంబర్ 13 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లంక మల్లారం గ్రామం లో 20 లక్షల ఖర్చుతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితీ కార్యాలయన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అనంతరం అంగన్వాడి పిల్లలకు దుస్తులు పంపిణీ చేశారు అనంతరం గ్రామపంచాయితీ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు ని శాలువాతో సత్కరించారు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం లక్షలు ఖర్చుపెట్టి గ్రామపంచాయితీ కార్యాలయాలు నిర్మిస్తుందని ప్రజలకు ఏ సమస్య వచ్చిన పంచాయతీ సిబ్బంది తక్షణమే స్పందించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఏప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరేలా ప్రభుత్వ అధికారులు కృషి చేయాలని తెలియజేశారు గత ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని అయినా గాని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తుందని ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రైతులకు రెండు లక్షల రూపాయలు రైతు



రుణమాఫీ చేసిన ఘనత మన కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని అనేక సంక్షేమ పథకాలను మహిళల పేరు మీద ఇస్తూ మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెలియజేసిన పినపాక నియోజకవర్గ



శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల చెల్లింపులో అధికారుల నిర్లక్ష్యం విడనాడాలి

- ఏఐటియుసి రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: డిసెంబర్ 13 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ప్రతినెల 7వ తేదీలోపు వేతనాలు చెల్లింపుకు తగిన చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సింగరేణి సివిల్ అధికారులు, ఎకౌంట్స్ అధికారులు నిర్లక్ష్యం విడనేయడాలని, తక్షణమే వేతనాల చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్-ఏఐటియుసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగానీ కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కృష్ణఫర్ లు డిమాండ్ చేశారు.శుక్రవారం నాడు కొత్తగూడెం కార్పొరేట్ లో కాంట్రాక్టు కార్మికులుకు తక్షణమే వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు.సింగరేణి యాజమాన్యం సకాలంలో బిల్లులు చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని మరియు పనులు చేయించుకోవడంలో శ్రద్ధ తీసుకుంటున్న అధికారులు వేతనాల చెల్లింపుకు చర్యలు తీసుకోవడం లేదని, ప్రతినెల కాంట్రాక్ట్ కార్మికులకు ఏడవ తేదీలోపు వేతనాలు చెల్లించాలని సర్క్యులర్ జారీచేసిన సివిల్ అధికారులే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కార్పొరేట్ లో అనేకమంది కాంట్రాక్ట్ కార్మికులు సకాలంలో వేతనాల రాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రతి నెల 7వ తేదీ లోపు వేతనాలు చెల్లించడానికి చర్యలు తీసుకోని ఎడల సింగరేణి ప్రధాన కార్యాలయం ముందు ఆందోళన చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కే నరసింహ,వినోద, అనసూర్య,లక్ష్మి, శాంత,శంకర్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం






### - గిరిజన హాస్టల్ లో విరిగిన విద్యార్థి కాలు.

పాలేరు డిసెంబర్ 13 నిజం చెప్పుతం న్యూస్ ,,ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం, సుద్ద వాగు తండా కు చెందిన బానోత్ మల్లికార్జున భార్య నాగమణి, దంపతులకు ఒక కుమార్తె , ఒక కుమారుడు, కూతురిని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో చేర్పించారు, ప్రైవేటు పాఠశాలల్లో చదివించే స్తోమత లేక ప్రభుత్వ హాస్టల్లో చేర్పించారు, రెక్క ఆడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబాలలో ఇలాంటివి జరగటం బాధపడవలసిన విషయం నిరుపేద కుటుంబంలో ఇలాంటివి కష్టాలు ప్రభుత్వ హాస్టల్లో తల్లి తండ్రి క్షేమం కోరి కూతుర్ని హాస్టల్లో చదివిస్తున్నారంటే ప్రభుత్వంపై నమ్మకం ఉండి ఆ తల్లితండ్రులు క్షేమంగా ఇంటి దగ్గర పనులు చేసుకుంటూ పోతున్నారు, అలాంటిది ప్రభుత్వం హాస్టల్లో నమ్మకం లేకుండా పోతుంది, తండ్రి ఒక్కడ కూతురు ఒక్కడ, ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో నమ్మకం లేకుండా పోతుంది,ఉంటుండగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సమాచారం,రూరల్ మండలం గొల్లగూడెం ఆశ్రమ పాఠశాలలో ఘటన,కోతులు తరుముతుండడంతో పరిగెత్తుతూ కిందపడిన విద్యార్థి.ఉదయం కిందపడితే, సాయంత్రానికి మాకు సమాచారం చెప్పరంటున్న పాప తండ్రి.తరుచూ ఇలాంటి ఘటనలు జరుగుతున్నవి అంటున్న విద్యార్థులు.వార్డెన్,ప్రిన్సిపాల్ దురుసుగా మాట్లాడుతున్నారంటున్న తల్లి,దండ్రులు,ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో అనాధలుగా పాఠశాల విద్యార్థులు.

## పురుగుల మందు సేవించి 108 వాహన ఈఎంటి ఉద్యోగి మృతి

### - డబ్బులు ఇప్పించుటకు మధ్యవర్తిగా ఉండటమే మృతికి కారణమ?



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: డిసెంబర్ 13 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:కరకగూడెం ప్రభుత్వ వైద్యశాలలో 108 వాహనంలో ఈఎంటి(ఈ ఎమ్ టి)ఉద్యోగిగా పనిచేస్తున్న మండల పరిధిలోని చిరుమళ్ళ గ్రామానికి చెందిన దోమల.ప్రణయ్ అనే యువకుడు గత నెల 30 వ తారీఖున పురుగుల మందు సేవించి ఈ విషయం ఇంట్లో ఎవ్వరికి చెప్పకుండా రెండు రోజుల పాటు ప్రభుత్వ వైద్యశాలలో వైద్యంచేయించుకోని ఈనెల రెండవ తేదిన అయ్యప్ప స్వామి ఇరుముడి కట్టుకోని శబరి వెళ్ళాడు అక్కడికి వెళ్ళినా తర్వాత ఆరోగ్యం సహకరించకపోవడంతొ తోటి స్వాములు అక్కడ వైద్యం చేయించి తిరిగి విజయవాడ రావడంతో ప్రణయ్ ఆరోగ్య పరిస్థితి మరింతగా క్షీనించడంతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.కుటుంబ సభ్యులు ఖమ్మం లో ఓ ప్రవేటు హాస్పటల్ చేర్పించారు. చికిత్సా పోందుతు రాత్రి మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు.అలాగే అతడు పినపాక మండలంలోని సహచర ఉద్యోగి వద్దనుండి కరకగూడెం గ్రామంలోని ఒక్కరి,ఇద్దరు వ్యక్తులకు డబ్బు అప్పుగా ఇప్పించి నందుకు మధ్యవర్తిగా ఉండటంలతో అప్పు ఇచ్చిన వ్యక్తి మృతుడు ప్రణయ్ అయ్యప్ప స్వామి మాలదారణ దరించి ఉన్న సమయంలో అతని ద్విచక్ర వాహనం లక్కోన్నడంతో మనస్థాపానికి గురై పురుగుల మందు తగినట్లుగా సన్నిహితులు, స్నేహితులు అనుకుంటున్నారు. 100 పడకల ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు.

## బేషరతుగా రైతు రుణమాఫీ వెంటనే అమలు చేయాలి : రైతు సంఘం నాయకులు




బోనకల్ : డిసెంబర్ 13. నిజం చెపుతాం: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల రూపాయల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని శుక్రవారం రైతు సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఆర్.ఐ. గుగులోతు లక్ష్మణ్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ వైరా లో జరిగిన రైతు సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా రైతులందరికీ రెండు లక్షల రూపాయల రుణమాఫీని చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. పలుచోట్ల టెక్నికల్ ఇష్యూ తో రైతుల ఇబ్బందులు పడుతున్నారని మరణించిన రైతులకు రుణమాఫీ, భూములు అమ్ముకున్న రైతులకు రుణమాఫీ అందటం లేదని వారందరికీ రుణమాఫీ వచ్చేలాగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. ఇదే విషయంపై ఈనెల 23న వేయి మంది రైతులతో కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కిలారి సురేష్ మాజీ మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ తుళ్లూరు రమేష్, మాజీ ఎంపీపీ చిట్టిమోదు నాగేశ్వరరావు లక్ష్మీపురం మాజీ ఉప సర్పంచ్ గుడ్డురి ఉమా. గ్రామ సిపిఎం పార్టీ వెంకట నరసయ్య. పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గ్రూప్ 2 అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి సకాలంలో చేరుకోవాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 13 (నిజం చెపుతాం)పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒక కార్డు ఒరిజినల్ తీసుకొని రావాలి.డిసెంబర్ 15, 16 ఆదివారం, సోమవారం నిర్వహించనున్న గ్రూప్ 2 పరీక్షలకు అభ్యర్థులు నిర్ణీత సమయానికి హాజరుకావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడు ఒక ప్రకటనలో తెలిపారు.కలెక్టర్ వివరిస్తూ ఉదయం 10 నుండి 12.30 వరకు, మధ్యాహ్నం 3 నుండి 5.30 వరకు నిర్వహించే గ్రూప్ 2 పరీక్ష రాసేందుకు అభ్యర్థులు నిర్ణీత సమయం అంటే ఉదయం 9.30 మధ్యాహ్నం అయితే 2.30 కి నిమిషం ఆలస్యమైనా లోపలికి అనుమతి ఉండదని తెలియజేశారు. సమయానికి చేరుకునేలా ఒక రోజు ముందే పరీక్ష కేంద్రాలను చూసుకోవాలన్నారు. విద్యార్థులు ఈ విషయాన్ని అర్థంచేసుకుని పాటించాలని కోరారు.అదేవిధంగా పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒక కార్డు



ఒరిజినల్ గుర్తింపు కార్డు మాత్రమే తీసుకొని రావాలని కలర్ జీరాక్స్

కాపీ తెచ్చిన చెల్లదని తెలియజేశారు. విద్యార్థులు బ్లూ లేదా బ్లాక్ పాయింట్ పెన్ను, హాల్ టికెట్, ఏదైనా గుర్తింపు కార్డు తప్ప మరే విధమైన వస్తువులు పరీక్ష కేంద్రంలోకి తీసుకురావడానికి అనుమతి లేదు. సెల్ ఫోన్ లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, పేజర్స్, టాబ్లెట్స్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, గడియారం, గణిత టేబుల్, లాగ్ పట్టికలు, పర్స్, పరీక్ష ప్యాడ్ , నోట్ బుక్స్ లేదా విడి పేపర్లు, ఆభరణాలు (మంగళ సూత్రం, గాజులు తప్ప) హ్యాండ్ బ్యాగులు, పౌచ్ లు తీసుకొని రావద్దని వాటిని ఎట్టిపరిస్థిల్లోనూ అనుమతించేది లేదన్నారు.ఒకవేళ డౌన్ లోడ్ చేసుకున్న హాల్ టికెట్ బ్లర్ గా ఉన్న, ఫోటో సరిగ్గా కనిపించకపోయినా (3) పాస్పోర్ట్ సైజ్ ఫోటో లతో వెబ్సైట్ లో పెట్టిన ప్రోఫార్మ లో అండర్ టేకింగ్ లెటర్ పై గెజిటెడ్ అధికారి సంతకం తీసుకొని రావాల్సి ఉంటుందని తెలియజేశారు.దివ్యాంగులు పరీక్ష రాసేందుకు స్క్రయిబ్ అర్హత కలిగిన వారు తప్పనిసరిగా సదరం సర్టిఫికెట్ చీఫ్ సూపరింటెండెంట్ కు చూపించాల్సి ఉంటుందని చెప్పారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత....

### - కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.

వెల్దండ డిసెంబర్ 13( నిజం నిజం చెపుతాం) వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామ పంచాయతీ కీ చెందిన నెంట బాలయ్యకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 60,000 వేలు రూపాయలు, కనుక హిమ బిందు సాగరికకు సహాయనిధి చెక్కు 60,000 వేలు రూపాయలు మరియు గంగాపురం లక్ష్మమ్మ మాడుగుల సత్యనారీలకు కల్యాణ లక్ష్మి చెక్కులను కల్వకుర్తి ఎమ్మెల్యే ఆఫీస్ లో అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ,గ్రామస్తులు అంజనేయులు, అనిల్ కుమార్, నెంటా శ్రీను, దశరథ%శీ%, మల్లయ్య, మాదవులు, తదితరులు వున్నారు



## సీసీ రోడ్ ప్యాచ్ వర్క్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే శ్రీ కాలేరు వెంకటేష్

అంబర్పేట్: డిసెంబర్13( నిజం చెపుతాం) అంబర్ పేట ఎమ్మెల్యే శ్రీ కాలేరు వెంకటేష్ అంబర్ పెట్ డివిజన్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ తో కలిసి, సుమారుగా 17 లక్షల రూపాయల అంచనా వ్యయంతో ఎం సి హెచ్ కాలనీలో సిసి రోడ్ ప్యాచ్ వర్క్ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబర్ పెట్ డివిజన్ పరిధిలో ఇప్పటికే అనేక చోట్ల నూతన సిసి రోడ్లు వేయడం జరిగిందని,అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఈరోజు కాలనీలో నూతన సీసీ రోడ్డు ప్యాచ్ వర్క్ పనులను చేపించడం జరుగుతుందని తెలియజేశారుఈ కార్యక్రమంలో ప్రశాంతి, శ్రీగంద్,వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గ,బిఆర్ఎస్ పార్టీ అంబర్ పెట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జాఫర్,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నేర పూరిత సమాజమే...





### - అల్లం కిరణ్ ను చంపేసిందిబిఅల్లం నారాయణ.
### - మానవీయ సమాజాన్ని పెంపొందించే సైన్స్ కావాలిబిఅల్లం రాజయ్య.

మిర్యాలగూడ డిసెంబర్ 13 (నిజం న్యూస్) అభివృద్ధి చెందిన దేశాలని చెప్పుకుంటున్న అగ్రరాజ్యాలలో నేర పూరిత ఆలోచన విధానం నానాటి కి పెరిగిపోవడం వలన అనేక అలజడు లకు అశాంతులకు కారణమవుతుందని మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక మిర్యాలగూడలోని లోటస్ హై స్కూల్ లో అల్లం కిరణ్ 17వ వర్ధంతిని అల్లం కిరణ్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కేతనపల్లి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతూ మెదడులో రక్త ప్రసన్న వ్యవస్థ గురించి తెలుసుకోవడం ద్వారా మానవాభివృద్ధి జరుగుతుందని అల్లం కిరణ్ ఆశించాడని, కానీ అల్లం కిరణ్ సంకల్పం నెరవేరకముందే అగ్రరాజ్యం అతని ఆశయాలను ఆర్పేసిందని అన్నారు. తదనంతరం అల్లం రాజయ్య మాట్లాడుతూ అల్లం కిరణ్ ఎంచుకున్న మార్గం శాస్త్రీయ విద్యా విధానమని, ఉత్పత్తిలో మార్పు తీసుకురానంతవరకుఆ ఉత్పత్తి సమాజానికి ఉపయోగపడునంతవరకు సామాజిక అభివృద్ధి చెందదని కిరణ్ నమ్మేవాడని అన్నారు. తదనంతరం టాలెంట్ టెస్ట్ లో గెలుపొందిన విద్యార్థుల విద్యార్థులకు మెమొంటోలు మెడల్స్ బహూకరించారు. శనివారం మహబూబ్ నగర్లో సమూహ రైటర్స్ సెక్యులర్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించనున్న కరపత్రాన్ని అల్లం రాజయ్య అల్లం నారాయణతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో అల్లం శోభారాణి, సీనియర్ జర్నలిస్టు పున్నా కృష్ణమూర్తి కవి రచయిత మోహన్ బుషి, సమూహ రైటర్స్ ఫోరం కస్తూరి ప్రభాకర్, సీనియర్ సైంటిస్టు మర్రి మనోహర్, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, కొండల్ రెడ్డి,విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య మట్టి మనిషి వేనే పల్లి పాండురంగారావు, లోటస్ హై స్కూల్ కరస్పాండెంట్ చైర్మన్ వరప్రసాద్, శ్యాంసుందర్ రెడ్డి, ఉదయ, డాక్టర్ సాహితీ, బీసం రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతలకు అండగా వైసీపీ ధర్నా..

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) డిసెంబర్ 13 : కూటమి ప్రభుత్వం అన్నదాతలను మోసం చేస్తుందని వైసీపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. శుక్రవారం ముందుగా కాకినాడ జిల్లా పరిషత్ సెంటర్ నుంచి వైసీపీ శ్రేణులతో జిల్లా కలెక్టరేట్ వరకు సాగింది. మాజీ సీఎం వైఎస్ జగన్ రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపు మేరకు రైతులతో ధర్నా నిర్వహించారు. ఎన్నికల ముందు కూటమి ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని రైతులకు ఇస్తానన్న డబ్బుని వెంటనే వారి ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జేసీకి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు, ఎమ్మెల్సీ పి అనంత ఉదయభాస్కర్, వైసీపీ నాయకులు దాడిశెట్టి రాజా, నాగులాపల్లి ధనలక్ష్మి,




ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, ముద్రగడ పద్మనాభ రెడ్డి, దవులూరి దొరబాబు, తోట రాంజీ, పొలసపల్లి సరోజ, సుంకర శివప్రసన్న, జమ్మలమడక నాగమణి, మాకినీడి శేషు కుమారి, అంగూరి లక్ష్మీ శివకుమారి తదితరులు పాల్గొన్నారు.. ..

## శ్రీ మల్లన్న జాతరకు ఆహ్వానం



### - శ్రీ మల్లన్న జాతర కళ్యాణ మహొత్సవానికి కల్వకుంట్ల కవిత ఎమ్మెల్సీ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

నారాయణఖేడ్ నిజాంపేట్ ప్రతినిధి డిసెంబర్ 13(నిజం చెపుతాం)నారాయణఖేడ్ మండలం అనంతసాగర్ గ్రామంలో తేదీ 15-12-2024 ఆదివారము నాడు ఉదయం 11-00 గంటల కు శ్రీ మల్లన జాతర కళ్యాణ మహొత్సవం జరగా నుండగా ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఎమ్మెల్సీ గారిని కలిసి ఆహ్వానించగావారు సానుకూలంగా స్పందించారని కచ్చితంగా వచ్చి మల్లన్న కళ్యాణం లో పాలు కొంటారని మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి తెలిపినారు.వారి వెంట నారాయణఖేడ్ మండల బారసా పార్టీ అధ్యక్షుడు తుర్కాపల్లి తాజా మాజీ సర్పంచ్ కుమ్మరి పరమేష్ అనంతసాగర్ మాజీ సర్పంచ్ కుమ్మరి సిద్దు ఉన్నారు. వారు ఇట్టి కార్యక్రమంలో ఉదయం 11-00 గంటలకు హాజరు కానున్నారు అని అందుకు బీ అర్ ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపు నిచ్చారు.ఇట్టి దేవుని కార్యక్రమంలో అందరు పాల్గొని మల్లన్న స్వామి కృపకు పాత్రులు కావాలన్నారు.

## రెండవ విడత దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేయాలి



నేరేడుచర్ల డిసెంబర్ 13 (నిజం చెపుతాం న్యూస్): దళిత బంధు సాధన సమితి నాయకులు పల్లెపంగు నాగరాజుఈ సందర్భంగా వారు మాట్లాడుతూదళిత బంధు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోగిల మహేష్ రాష్ట్రకన్వీనర్చిట్టిమల్లసమ్మయ్యఅదేశగానుసారం,దళిత పక్షపాతి అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వ%శీ%,గత ప్రభుత్వంలో ఎన్నికల ముందు అధికారులచే ఎంపిక కాబడి నిధులు అకౌంట్లో పడిన తరువాత,ఎన్నికల కోడ్ కారణముగా నిధులు డ్రా చేసుకోలేక పోయాము. కాబట్టి,16 తెదీ నుండి జరగబోయే అసెంబ్లీసమావేశాలలో,గత ప్రభుత్వం అధికారులచే ఎంపిక చేయబడ్డ రెండో విడత దళిత బంధు లబ్ధిదారుల ఖాతాలో, నిదులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఎమ్మెల్యే ,మంత్రులు శాసన సభ సాక్షిగా గళ మెత్తాలని కోరారు.ఈ కార్యక్రమములో లకుమల్ల రవీందర్,నందిపాటి గురువయ్య,ఇంజమూరి రాములు,లంకెపెల్లి నాగార్జున, ఇంజమూరి రాజేష్,మిడటపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రామాపురం అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం



నేరేడుచర్ల డిసెంబర్ 13 (నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల న్యూస్ .మున్సిపాలిటీ పరిధిలోని శుక్రవారం రామాపురం 1-2 అంగన్వాడీ కేంద్రాలలో మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. సందర్భంగా గర్భిణీలు,బాలింతలు అంగన్వాడీ కేంద్రాలను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు అనసూర్య,అంగన్వాడీ టీచర్లు చింతమల్ల ప్రీతి,వాస అన్నమ్మ,ఆయా, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.